@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932


తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



- టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ
- మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం
- వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు
- వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి**

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసి--వాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్?ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్?లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్?నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?తో కలిసి సీఎం - మిగతా3లో

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




# పేదలకు వైద్య భరోసా

- ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్
- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వాసుపత్రి ఆరోగ్య భరోసా
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఈ క్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు



**అమరావతి**

ప్రాణం మీదికి వచ్చినప్పుడు ప్రాణం నిలబెట్టే వైద్యం అందితే అదే అసలైన వైద్య భరోసా. ఇదే లక్ష్యంతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ వైద్య సిబ్బందితో పేదల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. క్రిటికల్ కేర్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు యత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో విశాల వాతావరణంలో అధునాతన సాంకేతిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వాసుపత్రిపై కథనం. విశాలమైన హాల్, - మిగతా3లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి
- పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం
- పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం
- నాడు వైసీపీ నేతలు ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్లు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో - మిగతా3లో

# గణేశ్ నిమజ్జనాలు.. డీజే వాహనాలను అడ్డుకోవద్దు

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి
- నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



# అటు కరవు, ఇటు వరదలు



ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా భూమిపై నీటి వ్యవస్థ (వాటర్ సైకిల్) తీవ్ర అస్తవ్యస్తంగా, అత్యంత ప్రమాదకరంగా మారుతోందని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) గురువారం హెచ్చరించింది. గ్లేసియర్లు (హిమానీనదాలు) వేగంగా కరిగిపోతుండటం, మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో ఒకచోట భారీ వరదలు, మరోచోట కరవులు సంభవిస్తున్నాయని పేర్కొంది. రానున్న భయంకరమైన ఎల్‌నినో ప్రభావం ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయనుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా భవిష్యత్తులో ప్రజల జీవనోపాధి, ఆరోగ్యం, ఆహార భద్రత, ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రిపోర్టులో పేర్కొంది. ఈ క్రమంలోనే ప్రపంచం ముందు భారీ నీటి సంక్షోభం ముప్పు పొంచి ఉందని, ఇదంతా మానవాళి మనుగడకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నాయని హెచ్చరించింది. ఐదేళ్ల పాటు పరిశోధన చేసిన 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ వాటర్ రిసోర్సెస్' రిపోర్టులో డబ్ల్యూఎంఓ ఈ కీలక విషయాలు వెల్లడించింది.

**ఆసియా, ఆఫ్రికాపైనే అత్యధిక ప్రభావం**

గత ఐదేళ్లలో సంభవించిన నీటి సంబంధిత విపత్తుల్లో (వరదలు, కరవులు) సగానికిపైగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోనే ఉన్నాయని డబ్ల్యూఎంఓ స్పష్టం చేసింది. ఈ రిపోర్ట్ ప్రకారం, నీటి విపత్తుల వల్ల సంభవించిన మరణాల్లో 80 శాతానికిపైగా ఈ రెండు ఖండాల్లోనే నమోదవడం గమనార్హం. కొన్ని చోట్ల ఒక విపత్తు నుంచి కోలుకోక ముందే మరో తీవ్ర ఘటన సంభవించిందని పేర్కొంది. డబ్ల్యూఎంఓ నివేదిక ప్రకారం, భూమిపై ఉన్నటువంటి అన్ని ప్రధాన గ్లేసియర్ ప్రాంతాలు మంచును కోల్పోతుండటం ఇది వరుసగా నాలుగో ఏడాది. 2023-25 మధ్య కాలంలో చూస్తే గ్లేసియర్లు ఏకంగా 1400 గిగాటన్నుల మంచును కోల్పోయాయి. ఈ నీరు ఎంత ఎక్కువ అంటే దీనితో సుమారు 56 కోట్ల ఒలింపిక్ పరిమాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చు. ఇంకా సమస్త మానవాళి ఏడాది పొడవునా ఉపయోగించే మంచినీటిలో సుమారు మూడోవంతుకు సమానం. 2025లో ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండింతల బావుల్లో భూగర్భ జలాలు చారిత్రక సగటు కంటే కూడా దారుణంగా పడిపోయాయి. భూమిపై నీటి నిల్వల్లో భూగర్భ జలాల పాత్ర కీలకం. కానీ భారత్, ఐరోపా, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలోని పలు ప్రాంతాల్లో ఈ భూగర్భ జలాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. 2022-25 మధ్య కాలంలో ఈ ప్రాంతాల్లో తరచుగా భూగర్భ జలాల లోటు నమోదైంది.

ఇంకా 2025 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నదుల్లో నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోయింది. అంటే నదుల్లో నీటి మట్టాలు కూడా వేగంగా పడిపోతున్నాయని, గత 35 ఏళ్లలో చూస్తే అత్యల్ప నీటి ప్రవాహం నమోదైన సంవత్సరాల్లో ఇదొకటిగా నిలిచిందని ఔమీా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అమెజాన్, జాంబేజీ, నైలు వంటి ప్రధాన నదీ పరివాహక ప్రాంతాల్లోనూ నీటి ప్రవాహాలు పెద్ద మొత్తంలో పడిపోవడం మరింత ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**ప్రపంచ దేశాలు సహకరించుకుంటేనే సమస్యకు పరిష్కారం!**

డబ్ల్యూఎంఓ సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో మాట్లాడుతూ, 'గ్లేసియర్లు, భూగర్భ జలాలు భూమికి ఒక బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వంటివి. ఇవి కరవు కాలంలో భూమిని కాపాడే రక్షణ కవచంగా (బఫర్) పనిచేస్తాయి. సాధారణంగా దశాబ్దాల వరకు ఇవి నీటిని నిల్వ చేసుకుంటాయి. కానీ ఇటీవల పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. మనం ఆ సేవింగ్స్ ఖాతాను నిరంతరం వాడేస్తూ ఖాళీ చేస్తున్నాం. 2014-16 నుంచి ప్రపంచవ్యాప్తంగా నీటి నిల్వలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. వరుసగా నాలుగో సంవత్సరం కూడా భూమిపై ఉన్న ప్రతి ప్రధాన హిమానీనద ప్రాంతం తీవ్రంగా మంచును కోల్పోయింది. ప్రపంచవ్యాప్తంగా 2025లో మూడింట రెండొంతుల బావుల్లో భూగర్భ జలాలు సాధారణం కంటే దిగువ స్థాయికి పడిపోయాయి' అని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎల్ నినో రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో వరదల్ని, మరికొన్ని ప్రాంతాల్లో కరవుల్ని తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని సౌలో హెచ్చరించారు. ఇదే సమయంలో నీటికి సరిహద్దులేం ఉండవని, ఒక దేశంలో నదీ పరివాహక ప్రాంతంలో జరిగే మార్పులు, మరో దేశంలోని నీటి లభ్యతను కూడా ప్రభావం చేయగలవని ఆమె స్పష్టం చేశారు. కాబట్టి ప్రపంచ దేశాలన్నీ నీటి డేటాను పరస్పరం పంచుకుంటూ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడు మాత్రమే రానున్న ముప్పు నుంచి మానవాళిని కాపాడుకోగలమని చెప్పారు.

# సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్?గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

**చిప్ తయారీకి భారత్**

సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.

**మిషన్ 2.0కు భారీగా నిధులు**

భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను



13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు.

**15 రోజుల్లోనే!**

భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తుచేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు.

**ఆర్థిక వృద్ధి- ప్రపంచ నమ్మకం**

భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు. అదే సమయంలో ప్రపంచ దేశాలకు భారత్‌పై ఉన్న విశ్వాసం కూడా పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుత సవాళ్ల మధ్య కూడా దేశం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన రేటింగ్ సంస్థ జేసీఆర్ఏ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌లో తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదగడానికి సెమీకండక్టర్ రంగం ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు.

**విశ్వకర్మ జయంతి- సెమీకాన్‌కు అనుసంధానం**

విశ్వకర్మ జయంతి రోజున సెమీకాన్ ఇండియా కార్యక్రమం జరగడం ప్రత్యేకమని ప్రధాని అన్నారు. సృష్టి, నిర్మాణానికి విశ్వకర్మ ప్రతీకగా భారత సంప్రదాయంలో భావిస్తారని చెప్పారు. ఒకవైపు శతాబ్దాల నాటి నిర్మాణ సంప్రదాయం, మరోవైపు 21వ శతాబ్దపు సాంకేతికత, ఆలోచన ఈ రెండింటి కలయికే ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ లక్ష్యానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు దిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో సెమీకాన్ ఇండియా 2026 జరుగుతోంది. సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్ అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్ రంగానికి చెందిన కంపెనీలు, నిపుణులు, పెట్టుబడిదారులు ఇందులో పాల్గొంటున్నారు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జీవవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టెంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

**కొనసాగుతున్న ఆపరేషన్**

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. హతమైన వారి గుర్తింపు, ఇతర వివరాలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

**లష్కరే ఉగ్రవాది హతం**

ఇటీవల దక్షిణ కశ్మీర్‌లోని సైద్‌పొరా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (రాజు) ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. జులై 8న ఐదు రోజుగా దాక్కొని ఉన్న ఎల్?ఈటీ ఉగ్రవాదని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్‌ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే జులై 8 ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మేలో దేశాన్ని కుదిపేసిన పుల్వామా ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి అర్జుమంద్ గుల్జార్ అలియాస్ బుర్హాన్ హంజా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయ పడిన హంజా, రావల్పిండి కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాలను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూలించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ ఇక కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయాత్మకమైన సమాధానాలను ఇస్తుందని ప్రపంచానికి చాటిచెప్పాయి. దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలిజాన్ని నిర్మూలించాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయి. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. "

**కర్ణాటక ప్రజలకు షా శుభాకాంక్షలు**

మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే క్రమంలో నిజాంలు, రజాకార్ల క్రూర పాలనను అంతం చేసిన స్వేచ్ఛా కాంక్ష, దేశభక్తి అనే అజేయమైన స్ఫూర్తిని ఈ రోజు భావి తరాలకు గుర్తుచేస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు వందనాలు." అని ఎక్స్‌లో అమిత్ షా మరో పోస్ట్ పెట్టారు.

**ప్రధానికి ముర్ము, చంద్రబాబు, పవన్ పుట్టినరోజు శుభాకాంక్షలు**

మరోవైపు, గురువారం నరేంద్ర మోదీ పుట్టిన రోజు కావడంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన 25 ఏళ్లలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుపరిపాలనను అందించారని నరేంద్ర మోదీని ముర్ము కొనియాడారు. ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పారని ప్రశంసించారు. ఈ ప్రజా సేవను మరింతకాలం కొనసాగించేలా మోదీ మరింత ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్ప ప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం వరకు 25 ఏళ్ల మోదీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చిందన్నారు. మోదీ సేవాగుణం, సంకల్పం, సుపరిపాలన, విజన్ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల్లో స్ఫూర్తి నింపుతోందని అభిప్రాయపడ్డారు. భరతమాత సేవలో నిరంతరం శ్రమిస్తున్న మోదీకి వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

**మోదీకి దేవేగౌడ బర్త్ డే విషెస్**

ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ. గురువారం మోదీ జన్మదినం కావడంతో విషెష్ చెబుతూ ఓ లేఖను రాశారు. దీన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో షేర్ చేశారు. నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం జీవించాలని, ఆరోగ్యంగా ఉండాలని దేవేగౌడలో లేఖలో ఆకాంక్షించారు. దేశాన్ని ముందుకు నడిపించడంలోనూ, దేశ సేవలోనూ నిరంతరం శక్తిని కలిగి ఉండాలని అన్నారు.

## '140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం'




రష్యా నుంచి మురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించటంపై భారత్ దీటుగా స్పందించింది. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇంధన అవసరాలను వివిధ వనరుల నుంచి తీర్చుకుంటూ, మారుతున్న అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది.

అమెరికా ప్రతిపాదిత ఆంక్షల ప్రభావంపై భారత్ గత కొన్ని నెలలుగా ఆ దేశ అధికారులతో చర్చలు జరిపినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపైనా ఈ తరహా చర్యల ప్రభావం ఉండొచ్చని భారత ప్రతినిధులు అమెరికా అధికారులకు వివరించినట్లు వెల్లడించింది. ఇంధన దిగుమతుల విషయంలో భారత్ ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ మార్గాలను అనుసరిస్తోందని కేంద్రం పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు మారుతున్న కొద్దీ కొనుగోలు వనరులను కూడా సర్దుబాటు చేసుకుంటామని తెలిపింది. అమెరికా బిల్లు ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని, తదుపరి పరిణామాలను బట్టి ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపింది. అదే సమయంలో దేశీయ వాణిజ్య, పరిశ్రమల సంస్థలతో కలిసి పనిచేసి కొత్త పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రభావాలను ఎదుర్కొనేందుకు చర్యలు చేపడతామని పేర్కొంది.

**అమెరికా సభలో బిల్లుకు ఆమోదం**

రష్యా, ఇరాన్‌పై ఆంక్షలను మరింత కఠినతరం చేసే 'లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'కు అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 262 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 159 మంది వ్యతిరేకించారు. ఇప్పటికే అమెరికా సెనెట్‌లోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించింది. దీంతో తదుపరి ప్రక్రియ కోసం బిల్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్దకు వెళ్లింది. ఈ చట్టంలో రష్యా ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ఆ దేశ ఇంధన ఎగుమతులకు సంబంధించిన సంస్థలు, నౌకలపై చర్యలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేసే ప్రధాన దేశాలపై అమెరికా అదనపు ఒత్తిడి తీసుకొచ్చేలా నిబంధనలు రూపొందించారు.

**భారత్‌కు 100 శాతం సుంకం ముప్పు?**

ఈ బిల్లులోని కీలక నిబంధన అమెరికా అధ్యక్షుడికి రష్యా పెట్రోలియం లేదా సహజవాయువు దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం కల్పిస్తుంది. రష్యా చమురు కొనుగోలు చేసే ప్రధాన దేశాల్లో భారత్, చైనా ఉండటంతో ఈ నిబంధనల ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. అయితే బిల్లు ఆమోదమైనంత మాత్రాన భారత్‌పై తక్షణమే 100 శాతం సుంకం అమల్లోకి వచ్చినట్లు కాదు. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, అందులో పేర్కొన్న పరిస్థితులు నెరవేరితే అమెరికా అధ్యక్షుడు ఆ అధికారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అంటే ప్రస్తుతానికి ఇది తక్షణ సుంకం కాకుండా భవిష్యత్తులో సుంకం విధించే అవకాశం కల్పించే చట్టపరమైన మార్గం మాత్రమే. రష్యాపై ఆంక్షలతో పాటు ఇరాన్‌కు సంబంధించిన ఆంక్షలను కూడా చేర్చారు. ట్రంప్ కోరిన మేరకు ఇరాన్‌పై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను మరో ఐదేళ్లు పొడిగించే అంశం కూడా బిల్లులో ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

# కూటమి లోపాలే...వైసీపీకి వరాలా



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్యమని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో–ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

# సింహపురి వైసీపీ నేతల కొత్త రాజకీయం



**నెల్లూరు :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు రోజుకొకరు చొప్పున ప్రెస్‌మీట్లు పెట్టి అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో, నిధుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, చేతిలో నిజంగా ఒక్క కాగితమైనా ఉంటే సాక్షి టీవీ మొదలుకుని సోషల్ మీడియా వరకు భూతద్దంలో పెట్టి రోజుకు వందల వార్తలు, రీల్స్‌తో హోరెత్తించే వైసీపీ ప్రచార యంత్రాంగం.. ఆధారాలు ఉన్నాయని సొల్లు చెబుతూంటే.. ఎవరూ నమ్మడం లేదు.సాధారణంగా ఏ రాజకీయ నేతపైనైనా అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజల్లో కొంతైనా చర్చ జరుగుతుంది. కానీ, మంత్రి నారాయణ విషయానికి వస్తే నెల్లూరు ప్రజల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరోపణలను విశ్వసించే పరిస్థితి లేదు. నారాయణ విద్యాసంస్థల ద్వారా వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్వయంగా నిర్మించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చి చిల్లర అవినీతికి పాల్పడతారంటే నెల్లూరు నగర ఓటర్లు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం, వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించే దాతృత్వ స్వభావం ఆయనదని, ప్రజలకు ఎప్పుడూ ఇచ్చే చేతే తప్ప ఆశించే మనస్తత్వం కాదని నగరంలో బలంగా ఒక ముద్ర ఉంది. అటువంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతపై బురదజల్లితే అది తిరిగి ఎదురుదెబ్బే కొడుతుందన్న ప్రాథమిక స్పృహ వైసీపీ నాయకత్వానికి కొరవడింది.ఈ ఆరోపణల వెనుక అసలు ఎజెండా రాబోయే నెల్లూరు నగర పాలక సంస్థ సహా జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలేనని స్పష్టమవుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని స్థానాలను కోల్పోయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ.. కేడర్‌లో స్థైర్యం నింపేందుకు, ఉనికిని చాటుకునేందుకు నారాయణపై టార్గెట్ ఫిక్స్ చేసుకుంది. నగర ఓటర్లలో నారాయణకు ఉన్న పట్టును, అభివృద్ధి రూపకర్తగా ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీయకపోతే కార్పొరేషన్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయం వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఎటువంటి పూర్వాపరాలు, పత్రాలు లేకుండా కేవలం మీడియా ముఖంగా మైకులు పట్టుకుని బురదజల్లే సరికొత్త రాజకీయ డ్రామాకు తెరతీశారు.విచిత్రమేమిటంటే.. నారాయణపై అవినీతి మరకలు అద్దాలని చూస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి నాయకుల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటన్నది నెల్లూరు జిల్లా ప్రజలకు తెలియనిది కాదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోర్టు ఫైళ్ల మాయం కేసు నుంచి అక్రమ మైనింగ్, ఇసుక దందాలు, సెటిల్‌మెంట్ల వరకు కాకాణిపై వచ్చిన ఆరోపణలు నెల్లూరు చరిత్రలోనే తీవ్రమైనవిగా నిలిచాయి. మరోవైపు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి, పెత్తనం గురించి స్థానికంగా కథలు కథలుగా చెప్పుకుంటారు. తమ పాలనలో వేల కోట్ల దోపిడీకి తెరతీసి, ప్రజాధనాన్ని స్వాహా చేశారని విమర్శలు ఎదుర్కొంటున్న ఈ నేతలు.. నేడు నారాయణ నీతి గురించి లెక్చర్లు ఇస్తుండటాన్ని చూసి నెల్లూరు పౌర సమాజం విస్మయం చెందుతోంది.నిరాధార ఆరోపణలతో ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయాలనే వ్యూహం కొన్నిసార్లు పనిచేయవచ్చు కానీ, ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తిపై గుడ్డిగా దాడికి దిగితే అది సెల్ఫ్ గోలే. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నారాయణపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం ద్వారా వైసీపీ తన మిగిలిన పరువును కూడా పోగొట్టుకుంటోంది.

# జలాధివాసమైన 5 వారాలకే 'సంగమేశ్వర' శిఖర దర్శనం



**కర్నూలు :** సంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైంది. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం. శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలించడంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.కృష్ణా నదికి వరద నీరు చేరినప్పుడు పూర్తిగా జలాధివాసమయ్యే నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరాలయం.. మళ్లీ వేసవిలోనే బయటకు వస్తుంది. కానీ, ఈ ఏడాది జలాధివాసమైన కొద్ది రోజుల్లోనే దర్శనమివ్వనుంది. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైన సంగతి తెలిసిందే. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఎగువ నుంచి ప్రవాహాలు లేకపోవడం, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల కారణంగా ఆలయ శిఖరం దర్శనమిచ్చినట్లు ఆలయ పురోహితులు చెబుతున్నారుసంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. జలాధివాసం అయ్యాక సాధారణంగా ఐదారు నెలలకు, అంటే వేసవి ప్రారంభంలోనే గానీ ఆలయ శిఖరం కనిపించదు. కానీ ఇప్పుడు నెల రోజుల్లోనే మళ్లీ ఆలయ శిఖరం దర్శనమిచ్చిందని పూజారులు చెబుతున్నారు. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం.శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 120 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ఏడాది జలాశయం పూర్తిగా నిండకపోవడం, తెలంగాణ వైపు విద్యుదుత్పత్తి చేయడం, ఏపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలిస్తుండటంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు లేనప్పటికీ ఎగువన కురిసిన భారీ వర్షాలకు కృష్ణా నదికి వరదలు రావడంతో ఆ నీరు శ్రీశైలం జలాశయానికి చేరింది. దాంతో శ్రీశైలం జలాశయం నీటితో కళకళలాడింది. ఫలితంగా సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాధివాసం అయింది. జలాధివాసం సందర్భంగా పురోహితులు, ఆలయ అర్చకులు గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో చీర, సారె సమర్పించారు. అయితే, తిరిగి ఇప్పుడు శిఖర దర్శనం కావడంతో జెండా కట్టారు.గతేడాది జూన్ 15వ తేదీన సంగమేశ్వరస్వామి గర్భాలయంలోకి నీరు ప్రవేశించగా.. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నీరు చేరింది. గతేడాది జూన్ 15న స్వామివారు జలాధివాసం కాగా.. మార్చిలో నీరు తగ్గి ఆలయం బయటపడింది. ఈ ఏడాది ఆగస్టు మొదటి వారంలో ఆలయం జలాధివాసం కాగా.. కేవలం ఐదు వారాల్లోనే ఆలయ శిఖరం కనిపించడం గమనార్హం.మార్చి నెలలో కనిపించాల్సిన సంగమేశ్వర ఆలయ శిఖరం.. వర్షాకాలం పూర్తి కాకముందే కనిపించడం ఎల్‌నినో తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పుడే పరిస్థితి ఎలా ఉంటే వేసవిలో పరిస్థితి ఏంటి? ఎల్‌నినో తీవ్రమై వచ్చే వర్షాకాలంలో సరిగా వర్షాలు కురవకపోతే ఎలా ఉంటుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. జలాధివాసమైన ఐదు వారాలకే సంగమేశ్వర శిఖరం తిరిగి కనిపించడం శివయ్య భక్తులకు ఆనందం కలిగించే విషయమే అయినప్పటికీ.. భవిష్యత్తు సమస్యలకు ఇది ఓ సంకేతం కావచ్చునే భావనా వ్యక్తమవుతోంది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు శ్రీశైలం జలాల వినియోగం విషయంలో క్రమశిక్షణతో వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా 400 టీఎంసీలు నీటిని వినియోగించుకుని, రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలు తీర్చుకోగలిగే వాళ్ళం అని అన్నారు. ప్రస్తుతం ఈసిఆర్ఎఫ్ డ్యామ్ కు సంబందించి గ్యాప్--1 నిర్మాణ పనులు 49 శాతం, గ్యాప్--2 పనులు 43 శాతం పూర్తి చేశాం. రైట్ కనెక్టివిటీస్ పనులు ఈ నెలాఖరు నాటికి, లెఫ్ట్ కనెక్టివిటీస్ పనులు నవంబర్ నాటికి పూర్తి కానున్నాయి. ఈసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం పెట్టారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి,ఎడమ గట్ల అనుసంధాన పనులు జరుగుతున్నాయి. 2024 జూన్ తరువాత 10,491 ఎకరాల భూసేకరణ చేసి, నిర్వాసితులకు 2,250 కోట్ల పరిహారాన్ని అందించాం. గత 5 ఏళ్ళ పాలనలో ఒక్క ఎకరం భూమి సేకరించలేదు, నిర్వాసితులకు ఒక్కరూపాయి పరిహారం అందించలేదు. కేంద్రం ఇచ్చిన 3850 కోట్ల రియంబర్స్‌మెంట్ నిధులను సైతం ప్రాజెక్టుకు గానీ, నిర్వాసితులకు గానీ ఖర్చుచేయకుండా దారిమళ్లించారు. కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసి నీళ్లు విడుదల చేసి దశాబ్దాల కల నెరవేర్చాం. రానున్న 3 ఏళ్లలో 35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యం పెట్టారు. వచ్చే 3 ఏళ్ళు ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను తీసుకొస్తాం అని మంత్రి వెల్లడించారు.

## పేదలకు వైద్య భరోసా.

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యవంతమైన బెడ్లు, ప్రతి బెడ్డు వద్ద అత్యాధునిక పరికరాలు, ప్రాణవాయువు అందించే పైపులు, సెంట్రల్ ఏసీ సదుపాయం. వీటిని చూస్తే ఇదేదో ఖరీదైన ప్రైవేటు ఆసుపత్రి అనుకుంటే పొరపాటే. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఇవి. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్‌లోని దృశ్యాలివి. పీఎం–అభీమ్ పథకంలో భాగంగా అధునాతన హంగులతో నిర్మించిన ఈ భవనాన్ని ఇటీవల కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**నిరంతర పర్యవేక్షణతో చికిత్స**

తూర్పుగోదావరి సహా పరిసర జిల్లాల్లోని పేదలకు వైద్యం పరంగా కొండంత భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అధునాతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చింది. తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి దూరప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండదు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్‌లోనే ఐసీయూ ద్వారా వైద్యం అందించే సదుపాయం కలిగింది. గుండె, ఊపిరితిత్తులు, మెదడు వంటి కీలక అవయవాలకు సంబంధించి తీవ్రసమస్యలతో వచ్చే రోగులకు నిరంతర పర్యవేక్షణతో చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతి పదిమందికి ఓ డ్యూటీ డాక్టర్: ఆస్పత్రి ప్రాంగణమంతా అడుగడుగునా అత్యాధునిక నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రోగుల బంధువులు కూర్చునేందుకు విశాలమైన కారిడార్లు, పేషెంట్ల కోసం లిఫ్టులు ఏర్పాటు చేశారు. అవసరాన్ని బట్టి ఒక్కో బెడ్ లేదా రెండు బెడ్లకు కలిపి ఒక నర్సును నియమిస్తున్నారు. ప్రతి పది మంది రోగులకు ఓ డ్యూటీ డాక్టర్ ఉంటారు.

**బెడ్ల సంఖ్యను పెంచేలా చర్యలు**

గతంలో రోజుకు 250 ఓపీ ఉండగా సౌకర్యాలు కల్పించాక రోజుకు 2 వేలకు పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. గతంలో అత్యవసర, తీవ్రమైన అనారోగ్య పరిస్థితి వస్తే విజయవాడ లేదా హైదరాబాద్ తరలించాల్సి వచ్చేది. ఈ ఆసుపత్రి కారణంగా వేల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెబుతున్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిని మరింత ఆధునీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో బెడ్ల సంఖ్యను పెంచేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య సదుపాయాలను, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందినీ నియమించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

## భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఆలయంలో పూజలు నిర్వహించారు.

25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు, "ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారబోతుంది. భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. సానుకూల దృక్పథం ఉంటే ఉన్నతస్థానాలకు వెళ్లగలరు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రతి పేదవాడికి తాగునీరు అందించాలనేదే ప్రధాని లక్ష్యం. సుమారు 11 కోట్లమంది పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నారు.

కొవిడ్ సంక్షోభంలోనూ ప్రధాని మోదీ మంచి పాలన అందించారు. కొవిడ్ సమయంలో 140 కోట్ల మందిని ప్రధాని మోదీ కాపాడారు. ప్రధాని మోదీ ఉచితంగా దేశ ప్రజలకు కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. ప్రపంచంలోని 101 దేశాలకు ప్రధాని మోదీ కొవిడ్ వ్యాక్సిన్లు పంపారు. గతంలో భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకునేది, ప్రస్తుతం భారత్‌లోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతుంది. టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీనే. మహిళలే కేంద్రంగా దేశంలో అభివృద్ధి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. బేటీ బచావో బేటీ పడావో, ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతోంది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతోందో ప్రధాని చూపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ సత్తాను ప్రధాని మోదీ ప్రపంచానికి చూపించారు. దేశంలో తీవ్రవాదం లేకుండా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ చర్యల వల్ల దేశంలో తీవ్రవాదం అంతమైంది. సుదీర్ఘకాలం నలిగిన అయోధ్య సమస్యను ప్రధాని పరిష్కరించారు. అయోధ్యలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తాం."

## గణేశ్ నిమజ్జనాలు: డీజే వాహనాలను అడ్డుకోవద్దు




ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.

# సుందరగిరిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం...

**మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం....**



**చిగురుమామిడి సెప్టెంబర్ 17(మీ వార్త విలేకరి):** సకల చరాచర సృష్టికి ప్రతి సృష్టి గావించి సర్వ మానవాళి మనగడకై అన్ని వృత్తుల వారికి సకల పనిముట్లు కల్పించి ప్రపంచాన్ని ముందుకు నడిపించే విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి ఉప సర్పంచ్ మెడబోయిన రాజులు హాజరై స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పంచభూతాలకు ప్రతిరూపమైన విశ్వకర్మ పథకాన్ని ఆవిష్కరించి మండలం అంతా సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుని ప్రార్థించి తీర్థప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ వార్డు మెంబర్లు పెసరు రాధాకృష్ణ,వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్ ఫ్యాక్స్ మాజీ చైర్మన్ జంగా రమణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు కోశాధికారి సిలుమోజు శ్రీకాంత్ గౌరవ సలహాదారు రాంపల్లి వెంకటచారి,రామోజు కృష్ణమాచారి సహాయ కార్యదర్శిలు రామోజు చంద్రమౌళి,విశ్వపతి వెంకటేష్, శ్రీరామోజు బ్రహ్మచారి,కొత్తపెల్లి శ్రీకాంత్,కొత్తపెల్లి వినోద్ కుమార్, చిట్టంపల్లి మురళి, గొల్లపెల్లి సదాచారి,గుగ్గిళ్ళ వేణుమాధవ్, చొప్పదండి సుధాకర్, అనూవోజు బాలకృష్ణ చారి, కందారపు మల్లేశం, అనువోజు చిరంజీవి,వడ్లూరి నరేష్, రంగు రాజేందర్,రమేష్,జగదీశ్వర్ శ్రీనివాస్,కేదారి,ఎదులపురం శ్రీనివాస్,పెద్దపెల్లి రవీందర్, కనపర్తి బ్రహ్మానంద చారి, కందుకూరి సత్యనారాయణ, చొప్పదండి సదాచారి, మూర్తి శ్రీనివాస్,శ్రీనివాస్,తిరుపతి ప్రశాంత్,సూర్య ప్రకాష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం వృద్ధాశ్రమంలో ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు

**ఆశ్రమ వాసులకు తెలంగం శెట్టి రాంప్రసాద్ మధ్యాహ్నం అన్నదానం చేసి 50 దుప్పట్లు పంపిణీ , వృద్ధాశ్రమానికి 8 సీలింగ్ ఫ్యాన్లు పంపిణి**





**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 27** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు పోలవరం మండలం స్థానిక గోదావరి నిలయం వృద్ధాశ్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తెలంగం శెట్టి రాంప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కందుల దుర్గేష్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమ వాసులకు తెలంగం శెట్టి రాంప్రసాద్ మధ్యాహ్నం అన్నదానం చేసి 50 దుప్పట్లు పంపిణీ , వృద్ధాశ్రమానికి 8 సీలింగ్ ఫ్యాన్లు అందజేసే సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తనయుడు,రాజమండ్రిలో కందుల న్యూరో కేర్ హాస్పిటల్ ఎం డి(జనరల్ మెడిసిన్,)డి ఎమ్ (న్యూరాలజీ),కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కందుల కృష్ణ తేజ పాల్గొని జనసేన నాయకులు, వృద్ధుల సమక్షంలో
మంత్రి బర్త్డే కేకును కట్ చేసి మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు , వృద్ధాశ్రమానికి 8 సీలింగ్ ఫ్యాన్లు అందజేసి వృద్ధులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.
తమ తండ్రి, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజున వృద్ధులకు చేసిన సేవా కార్యక్రమాలకు జనసేన మండల ఉపాధ్యక్షులు తెలంగం శెట్టి రాంప్రసాద్ ను అభినందించారు. వృద్ధులకు సేవ చేయాలనే ఆయన సంకల్పాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలంగం శెట్టి రాంప్రసాద్, జనసేన నాయకులు, వృద్ధులు మంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా సేవ చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లలని మరో 20 ఏళ్ళు మంత్రిగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ కందుల కృష్ణ తేజ ను శాలువా కప్పి సత్కరించారు. డాక్టర్ గా కృష్ణ తేజ పేదలకు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.
ఈ కార్యక్రమంలో
పోలవరం జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు ఎం బుచ్చిరాజు,సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి, మామిడిపల్లి వరప్రసాద్,
నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆటపాక వెంకటేశ్వరరావు,



జనసేన సీనియర్ నాయకులు,
లోవి శెట్టి వీరబాబు,శీలం వంశీ,
మహిళా నాయకురాలు సిగిలి సీత, నూనెం గంగారత్నం, కోటం లక్ష్మణరావు, కురసం రమేష్, చిక్కాల సీతా రాంబాబు, తేలే నరసింహమూర్తి, నరేష్, అనిశెట్టి రాదయ్య, సిద్ధన రామకృష్ణ,తెలగం శెట్టి ప్రసాద్, పలు మండలాల జనసేన మండల అధ్యక్షులు, అధిక సంఖ్యలో జనసైనికులు, వృద్ధులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి ఆళ్ళ నానికి అంత్యక్రియలు.

**పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ...**



**ఏలూరు, సెప్టెంబరు 17:** రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్ధీవదేహానికి గురువారం ఏలూరు శనివారపుపేటలో నాని ఇంటివద్ద అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజలు సందర్శనార్థమై ఉంచిన ఆళ్ళ నాని పార్ధీవదేహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ప్రయాణిస్తూ, అంత్యక్రియలు జరిగే ప్రదేశానికి తీసుకువచ్చారు. అనంతరం పోలీసు గౌరవవందనం గన్ సెల్యూట్ సమర్పించి గౌరవ సూచకంగా గాల్లోకి తూపాకులను పేల్చి గౌరవ వందనం చేశారు. అనంతరం గౌరవ వందనంగా ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. అంత్యక్రియలలో ఆళ్ళ నాని భార్య, ఇద్దరు కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి జిల్లాకే కాదు, రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. శాసనసభ్యులుగా, శాసన మండల సభ్యులుగా, ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసమస్యలు పరిష్కారానికి ఆయన విశేషంగా కృషిచేశారని అన్నారు. 2004 నుండి నాకు పరిచయం ఉందని, మంచి స్నేహభావ సంబంధాలు ఉండేవని అన్నారు. అసెంబ్లీలో తన శాఖకు సంబంధించిన అంశాలుపై ఎంతో పరిజ్ఞానంతో మాట్లాడే వ్యక్తిగా ఆళ్ల నాని కనిపించేవారని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎనలేనివి అన్నారు. రాష్ట్రంలో ప్రతి హాస్పిటల్లో కోవిడ్ వ్యాక్సిన్లు, ఆక్సిజను సిలిండర్లను తగినన్ని నిల్వలు పెడుతూ, కోవిడ్ ప్రత్యేక బెడ్లు, అందుకు అనుగుణంగా వైద్యులు, వైద్యసిబ్బంది అదనంగా నియమించి ఎంతోమందిని కోవిడ్ బారినుండి రక్షించగలిగారని అన్నారు.
?వివాదరహితుడిగా, మృదుస్వభావిగా అందరితో ఆప్యాయంగా మెలిగే నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ?ఆళ్ల నాని కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణీశివప్రసాదు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఘంటా ప్రసాదు, మాజీ మంత్రి మారడాని రంగారావు, మాజీ ఏపీ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, పలువురు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు నాయకులు, కుటుంబ సభ్యులు మరియు బంధు, మిత్రులు, అభిమానులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# బొరిబొరివలసలో పిఎం జన్ మన్ రోడ్డు,,ఇళ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి.

**సీపీఎం డిమాండ్.**





**అనంతగిరి,సెప్టెంబర్ 17 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ బొరిబొరివలస గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య,(మాజీ సర్పంచ్),గెమ్మెల దేవన్న గురువారం పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మంజూరైన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని,పిఎం జన్ మన్ పథకం కింద నిర్మించుకున్న ఇళ్లకు నిలిచిపోయిన బిల్లులను సకాలంలో విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.స్లాబ్ స్థాయికి చేరుకున్నా ఆరు నెలలుగా బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,అధికారులు స్పందించకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో పెషా కమిటీ కార్యదర్శి శిరగం అప్పలస్వామి,వార్డు సభ్యులు రామూర్తి,కిల్లో గురుమూర్తి,కిల్లో రామచందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రౌతులపూడి మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలపై సమీక్ష



**రౌతులపూడి, సెప్టెంబర్ 17:( మీ వార్త న్యూస్ ప్రతినిధి)**
రౌతులపూడి మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశపహాలులో మండల అభివృద్ధి అధికారి జి శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలోమండల పరిషత్ అధ్యక్షురాలు గంటిమళ్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం ప్రశాంతంగా జరిగింది. సమీక్షలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మినప విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వచ్చి తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఆర్డబ్ల్యూఎస్ జె. ఇ.గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోజల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి నీటి సరఫరాకు 20 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎంపీపీ గంటిమల్లా రాజ్యలక్ష్మి, జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ తిరుమల రాయల సూరెడ్డి, వాసిరెడ్డి మహాలక్ష్మి మరియు ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. ప్రతి ఒక్కరూ మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు

# వింజరంలో ఉపాధి పనికి వెళ్లి మృతి చెందిన గుగ్గులోతు కాంతమ్మ..



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 17**పోలవరం మండలం, వింజరం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వి బి జి రాంజీ పథకం ఏపీవో వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి.పోలవరం మండలం, వింజరం గ్రామంలో ఉపాధి పని జరుగుతుండగా గుగ్గలోతు . కాంతమ్మ (వయస్సు 62 సం.లు) అను వేతనదారులు పని ప్రదేశం లో గుండెపోటు మరియు పిట్స్ తో అకస్మాత్తుగా పడిపోవడం జరిగిందని,తోటి వేతనదారులు సహాయంతో వింజరం ఆరోగ్య కేంద్రం కు తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో ఆమె చనిపోయినట్లు తెలిపారు. గుగ్గలోతు కాంతమ్మ మృతితో గ్రామంలో విషాదశాయులు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. పని కోసం వచ్చి మృత్యువు ఓడిలోకి చేరడం బాధాకరమని ఏపీఓ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతురాలికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన పరిహారం వచ్చే అవకాశం ఉన్న ప్రయత్నించి ఆమె కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తానాని ఏపీవో తెలిపారు.

# గోదావరి పుష్కర రేవు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వినతి**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 17**గూటాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రధాన వీధి (మునసబు వీధి) వద్ద గోదావరి పుష్కర రేవు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరారు.పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును గూటాల వద్ద గ్రామస్థులు కలిసి వినతిపత్రం అందజేశారు.పోలవరం మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత పుష్కర రేవు ప్రాంతాన్ని మంత్రికి చూపించి సమస్యను వివరించారు.గోదావరి తీరంలో రేవు నిర్మాణం జరిగితే గ్రామ ప్రజలతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.పుష్కరాల సమయంలో రేవు నిర్మాణం ఎంతో ప్రాధాన్యత కలిగినదని మంత్రికి వివరించారు.రేవు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థుల వినతిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాపోలు గణపతి రత్తయ్యతో పాటు గూటాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు

# రైతులకు  పాస్ పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి** మండలం తాటియాకులగూడెం గ్రామంలోని రైతులకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పాస్ పుస్తకాలను గురువారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన హక్కులు, వివరాలు భద్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు పాస్ పుస్తకాలు ఎంతో ముఖ్యమైనవని, భూమికి సంబంధించిన హక్కులను స్పష్టంగా తెలియజేసే ఈ పత్రాల పంపిణీ ద్వారా రైతులకు మరింత భరోసా కలుగుతుందని తెలిపారు.
గత ప్రభుత్వ హయాంలో రైతుల పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలను ముద్రించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పాస్ పుస్తకాలపై వ్యక్తుల చిత్రాలకు బదులుగా ప్రభుత్వ రాజముద్రను ముద్రించే విధానాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు.  ప్రభుత్వ పత్రాలు ప్రజలకు, ముఖ్యంగా రైతులకు సంబంధించినవని, వాటిపై ప్రభుత్వ అధికారిక గుర్తింపు ఉండేలా చర్యలు తీసుకోవడం ద్వారా పాస్ పుస్తకాల విషయంలో ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టం చేసిందన్నారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిటి పెద్దిరాజు,విఆర్వో పాషా,కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, పద్దం వెంకటకృష్ణ, రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, వనమా రాంబాబు, కోడెల్లి చిన్ని, మామిళ్ల అప్పారావు, చప్పిడి హరికృష్ణ, మేకల మంగరాజు, మామిళ్ల బలరాం, సిరిబత్తుల స్వామి, గణేష్, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, కుంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# బందరు మేయర్  అభ్యర్థుల కోసం రహస్య విచారణ.....

**మచిలీపట్నం, సెప్టెంబర్ 17(మీ వార్త ప్రతినిధి)** ఎంతో చరిత్ర కలిగిన మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి కోసం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పరంగా సమర్థత కలిగిన అభ్యర్థుల యొక్క బయోడేటాను పోలీస్ ఇంటిలిజెంట్ ద్వారా రహస్యంగా సేకరిస్తున్నట్లుగా అత్యంత విశ్వసనీయంగా  తెలిసింది. ఈసారి కచ్చితంగా 100% స్ట్రైకింగ్ రేట్ తో మేయర్ సీట్ సంపాదించాలని కూ టమి ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ఉంది. అందులో భాగంగానే మచిలీపట్నంలో మేయర్ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పేరు తెరమీదకి వచ్చింది. ఇప్పటికే జనసేన పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడి ఎవరికి వారే తామే మేయర్ అభ్యర్థిని ప్రకటించుకున్నారు. అయితే ఉభయ శిబిరాలలో సీటు కేటాయిస్తే మాకు కేటాయించండి లేదా లంకి శెట్టి కి ఇవ్వండి అని కొత్త నినాదానికి తెరా లేపినారు.రెండు రోజుల క్రితం జిల్లా  ఇంటిలిజెంట్ పోలీస్ లంకిశెట్టి యొక్క వివరాలను సేకరించినట్లు తెలిసింది.. లంకిశెట్టి కి గల విద్య అర్హతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరాలు గత రాజకీయ అనుభవాన్ని ప్రభుత్వానికి పంపించారు. తెలుగుదేశం పార్టీ తరఫున 17వ డివిజన్ కౌన్సిలర్ ప్రతిపక్ష నాయకురాలుగా పనిచేసిన విద్యావంతురాలు మరకాని సమత కీర్తి మరియు భారతీయ జనతా పార్టీ తరఫున పంతం గజేంద్ర బయోడేటా కూడా సహకరించినట్టు తెలిసింది. ఏది ఏమైనా పేర్ని నాని రాజకీయం ఎదుర్కోవాలంటే ప్రజలలో పట్టున్న నాయకుడిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని ప్రభుత్వం నిర్ణయంతో ఉంది. మచిలీపట్నం పై ప్రత్యేక దృష్టిని పెట్టింది. మచిలీపట్నంలో కూటమి నాయకులు మధ్య సఖ్యత చాప కింద నీరు లాగా రోజు రోజుకి దూరం అవుతుంది ఎంపీ కి మంత్రికి మధ్య చాలా గ్యాప్ ఏర్పడింది.
రూరల్ ప్రాంతంలో జనసేన నాయకులు బహిర్గతంగానే టిడిపిని విమర్శిస్తున్నారు.

బిజెపికి మచిలీపట్నంలో ఏ విధమైన పదవులు కేటాయించకపోవడంపై బీజేపీ నాయకులు పెదవివిరుస్తున్నారు. ఈరోజుకి మచిలీపట్నంలో కూటమి కార్పరేటర్ల అభ్యర్థుల ఎంపిక ఒక కొలిక్కి రాలేదు జనసేన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎవరికి వారు సీటు మాది అనేది మాతో ఉన్నారు. ముందుగా మేలుకోకపోతే వెన్నుపోటు రాజకీయాలు జరిగే అవకాశం ఉంటుంది అంతిమంగా వైఎస్ఆర్సిపి లబ్ధి అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మేయర్ సీటు రిజర్వేషన్ ఏమి వస్తుందో అభ్యర్థులుగా ఎవరిని ఎంపిక చేస్తారు అనేది వెయ్యి మిలియన్ డాలర్ల ప్రశ్న గా మిగిలి ఉంది.. కూటమి ప్రభుత్వం లో అనైక్యత వైఎస్ఆర్సిపి కి బలం చేకూరుస్తుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

# భారత దేశాన్ని ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలిపిన నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు.....

దాసరి శ్రీనివాస్, పిన్నెంటి రత్తయ్య

**కృత్తివెన్ను సెప్టెంబర్ 17(మీ వార్త ప్రతినిధి)** ఒకప్పుడు పాకిస్తాన్, బాంగ్లాదేశ్ లాంటి దేశాలతో యుద్ధ వాతావరణం అంటేనే ఆమ్మో వాళ్ళ దగ్గర ఎన్ని ఆయుధాలు ఉన్నాయి, మన దగ్గర ఎన్ని ఆయుధాలు ఉన్నాయి, వాళ్ళ సైన్యం ఎంత, మన సైన్యం ఎంత, యుద్ధం వస్తే మనకి ఎంత నష్టం, వాళ్ళకి ఎంత నష్టం అంటూ టివిల్లో ఉదరగోడుతుంటే సామాన్య ప్రజలకు ఉప్పు, పప్పు ధరలు ఎంతకు వెళ్తాయో, యుద్ధం తర్వాత మన పరిస్థితి ఏమిటి లాంటి భయాలతో గుండెలు అదిరిపోయేవి అటువంటి సమయంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చి మన దేశంను ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశాల జాబితాలో నిలిపి ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ కూ బలమైన స్థానాన్ని అందించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కీ జన్మదిన శు భాకాంక్షలు అని బీజేపీ కృత్తివెన్ను మండల సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, టీడీపీ కృత్తివెన్ను మండల సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య. గోకుల్ చాట్, లుంబిని పార్క్, ముంబై దాడులు లాంటివి దేశంలో జరగకుండా పాకిస్తాన్ స్లిపర్ సేల్స్ ను ఉక్కుపాదంతో అణిచిన గొప్ప దేశ భక్తుడు మన ప్రధాని నరేంద్ర మోదీ అని మళ్ళీ కాశ్మీర్ ప్రాంతంలో మువ్వన్నెల జాతీయ



జెండా ఎగురుతుంది అంటే దానికి కారణం నరేంద్ర మోడీ యొక్క ఉక్కు సంకల్పం అని బీజేపీ కృత్తివెన్ను మండల సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, టీడీపీ కృత్తివెన్ను మండల సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. గురువారం కృత్తివెన్ను మండలం యండపల్లి మరియు గాంధీనగర్ గ్రామాల్లో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి (76) జన్మదిన వేడుకలు కూటమి నాయకులు, అభిమానులు మరియు గ్రామస్తులు ఆశీర్వాద దీపాలు వెలిగించి ఘనంగా జరిపారు. పదమూడు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పన్నెండు సంవత్సరాలు ప్రధాని మంత్రిగా అత్యంత ప్రతిభ చూపుతూ గుజరాత్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా దేశంలో నెంబర్ స్థానంలో ఉంచితే, దేశ ప్రధానిగా భారతదేశం ను ప్రపంచంలో శక్తి వంతమైన దేశంగా మార్చిన నరేంద్ర మోడీ  భారత దేశానికి గర్వకారణం అని దాసరి శ్రీనివాస్, పిన్నెంటి రత్తయ్య  అన్నారు. అభివృద్ధికి భారత్ దిక్సూచి అని పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఆత్మనిర్భరకు అదర్శ నాయకుడు ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ అని సురక్షిత సమృద్ధి తో కూడిన భవిష్యత్తు కోసం నరేంద్ర దామోదర్ దాస్ మోడీ లాంటి నాయకులు మన దేశానికీ అవసరం అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కీ శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంచారు. కూటమి  నాయకులు మాట్లాడుతూ ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలి అని, మంచి ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అలానే భారతదేశానికి మరింత కాలం సంరక్షకుడిగా, అఖండ భారతవని కీ సామ్రాట్ గా ఉండాలని ఆశిస్తూ కూటమి ప్రభుత్వం  ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.........

# మోదీ జన్మదినం సందర్భంగా విఘ్నేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

క్షణ ముక్తేశ్వర స్వామి ఆలయం లో ఆశీర్వాద ద్వీపాలంకరణ



**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,సెప్టెంబర్ 17** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అయినవిల్లి మండలంలోని ప్రసిద్ధ శ్రీ సిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పేరు మీద ప్రత్యేక లక్ష్మీ గణపతి హోమాన్ని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నరేంద్ర మోదీ గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రధాని మోదీకి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దేశానికి మరింత సేవ చేసే శక్తి ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలు, దేశ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోదీ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీ సిద్ధి వినాయక స్వామివారి ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులను శాలువా లతో ఘనంగా సత్కరించారు.

అనంతరం సాయంత్రం ముక్తేశ్వరం లో ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రం క్షణ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి ఆద్వర్యంలో ఆశీర్వాద దీపాలు వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ 76వ పుట్టినరోజు సందర్భంగా 76 అంకె తో చేసిన ద్వీపాలు అలంకరణ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కుడుపూడి సత్యవేణి చంద్రశేఖర్, వినాయక ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అల్లవరపు సంతోషి రవి శర్మ, మండల ప్రధాన కార్యదర్శి సరెళ్ళ దాసు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శివరామ్, ఓబీసీ నాయకులు ముషిని సత్యనారాయణ, సీనియర్ నాయకులు బావి శ్రీరాములు, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఆకుల గంగబాబు తదితర కార్యకర్తలు, ఆలయ భక్తులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, గౌతు నాగు ల ముద్దుల మనవడి బారసాల శుభకార్యం.



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్,** 17 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,ప్రముఖ రియల్టర్ గౌతు సుబ్రహ్మణ్యం(నాగు) ముద్దుల మనవడు, చల్లా సుధీర్ కుమార్, ఆశ దంపతుల రెండవ కుమారుడు గౌరీష్ నాగు ధ్రువ్ బారసాల శుభకార్యం బుధవారం కాకినాడ జిల్లా కత్తిపూడిలోని అమ్మమ్మ, తాతయ్యల ఇంట్లో అత్యంత వేడుకగా జరిగినది.చిన్న బిడ్డను మొదటిసారి ఊయలలో వేసే వేడుకను సాధారణంగా "బారసాల" లేదా "ఊయల వేడుక" అని అంటారు.పసుపు, కుంకుమ, పూలతో ఊయలను అలంకరించి చినబాబు చల్లా గౌరీష్ నాగు ధ్రువ్ ను ఊయలలో వేసారు.కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఆనందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు దంపతులు, గౌతు నాగు దంపతులు, చల్లా సుధీర్ కుమార్ దంపతులు బిడ్డను ఆశీర్వాదించి దీవించారు.ఈ బారసాల కార్యక్రమంలో గౌతు బుజ్జి, యాళ్ళ రాంబాబు,దూది చిన్ని,చల్లా నానాజీ, చల్లా భూషణం,సిరిగినీడి ఆదినారాయణ,రామకుర్తి జగాలు దంపతులు పాల్గొని చిన్నారి బాబుని ఆశీర్వదించారు. ఇంకను ఈ కార్యక్రమంలో ఎలుగుబంట్ల సాయిబాబు,సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), బంధు మిత్రులు పాల్గొన్నారు.

## వాలాసి అంగన్వాడీలో ఘనంగా పోషణ మాసం.

పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన.





**అనంతగిరి,సెప్టెంబర్ 17 ( మీ వార్త )** అనంతగిరి మండలం లుంగపర్తి సెక్టార్ వాలసి అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్త అమల ఆధ్వర్యంలో గర్భిణీలు,బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు. గర్భిణీలు,బాలింతలు పోషక విలువలున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.పోషణ మాసం కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా నందిని,ఆశా వర్కర్ వరలక్ష్మి, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో,ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.





**జీలుగుమిల్లి,( మీ వార్త ప్రతినిధి** )మండల కేంద్రం జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ, ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బిజెపి శ్రేణులు, గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాలను అందజేశారు.ఈ సందర్భంగా భాజపా సీనియర్ నాయకులు చాత్రాతి ప్రసాద్, మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ఉపాధ్యక్షులు భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, నాయకులు పులగం సుబ్బారెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, ఓ సూరి చంద్రం, కోటిరెడ్డి, సోమిరెడ్డి, వీరంకి బాలు, గెడ్డం రామకృష్ణ, కక్కిరాల మురళి .డాక్టర్ పవన్ కుమార్, , సిహెచ్ఓ శ్రీనివాసరాజు .హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ ,  నాగేశ్వరరావు వైద్య సిబ్బంది   పాల్గొన్నారు..

## కొత్త ఓటర్ల నమోదుకు యువత కృషి చేయాలి.

అనంతగిరి మండల టీడీపీ యువత అధ్యక్షుడు దుంబరి శ్యామ్ కుమార్.



**అనంతగిరి,సెప్టెంబర్ 17 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని టీడీపీ మండల యువత అధ్యక్షుడు దుంబరి శ్యామ్ కుమార్ సూచించారు.అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించి,వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించేందుకు యువత చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ యువత మరింత చురుకుగా పనిచేయాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దుంబరి శ్యామ్ కుమార్ సూచించారు.ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ,ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

**తల్లాడ గ్రామ పంచాయతీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరావు**



**తల్లాడ, మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,ఎంపీవో శ్రీ హరి క్రిష్ణ, బీజేపీ నాయకులు పెరిక కిరణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అప్పిరెడ్డి, ఏపీవో కోటయ్య, గ్రామ పంచాయతి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాన్ని సందర్శించిన గడ్డమణుగురవికుమార్.



**జీలుగుమిల్లి, . (మీ వార్త ప్రతినిధి)** మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మాజీ జెడ్పీటీసీ, జనసేన సీనియర్ నాయకులు, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం స్టేట్ ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడుతున్నాయని అన్నారు. ఉత్సవాలు ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు. గణేష్ ఉత్సవాల ద్వారా ప్రజల్లో దేశభక్తి, ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందిందన్నారు. ప్రస్తుతం కూడా గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిర్రి శ్రీను, కోలా మధు. వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు. .

## జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్బంగా గొల్లగూడెం గ్రామ పంచాయితి కార్యాలయం నందు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవివీరకృష్ణ

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.17.9.2026**



గొల్లగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ జాతీయ జెండా ని ఎగరావేయడం జరిగింది. ఈ కార్యక్రమని ఉద్దెశించి సర్పంచ్ ఉమాదేవి వీరకృష్ణ మాట్లాతూ నిజం నిరంకుశ పాలన నిరసిస్తూ,రజాకారుల దౌర్జన్యలను అణచివేస్తూ, భారత సైన్యం హైదరాబాద్ రాజ్యంలో ప్రవేశించి నిజంపోలీస్, రజాకార్ల బలగాలను అణచివేసి తెలంగాణ ప్రజల జీవితలో కొత్త వెలుగు తీసుకొచ్చిన రోజు అని హైదరాబాద్ భారతదేశం లో విలీనం అయిన రోజు సందర్భంగా మనం ఈ రోజు ఈ కార్యక్రమం జరుకోవడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు కోడూరి వీరకృష్ణ, వార్డు మెంబర్ బొగ్గుల కృష్ణ వేణి, కోడూరి దుర్గ రావు, పంచాయితీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, స్కూల్ ఎవి, అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు...

## పాయకరావుపేటలో స్వచ్ఛత హీ సేవా అవగాహనా ర్యాలీ ,,,




**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,**,సెప్టెంబరు 17 : పాయకరావుపేట మండలంలో గురువారం పంచాయతీ అధికారులు, సిబ్బంది స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సిబ్బంది, హరిత రాయబారులు చెత్త కుప్పలు తొలగించారు. డ్రెయిన్లు శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు ఎస్ జీవన లత, వైవి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ సీనియర్ నాయ ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోట నగేష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు), టౌన్ ప్రెసిడెంట్ యాళ్ళ వరహాలబాబు, చిరుకూరి పేర్రాజు, అటెండర్ సలికే రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ వృత్తిదారుల నైపుణ్యానికి మరింత ప్రోత్సాహం




**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** విశ్వకర్మ వృత్తిదారుల నైపుణ్యానికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్లోని వశిష్ఠ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిదారులు మరింత అభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్లో జ్యోతిబా పూలే విగ్రహాన్ని కలెక్టర్ ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ పి. గ్లోరియా, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఏ.వి. సూరిబాబు, చేనేత, జౌళి, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆళ్ల నాని మృతి బాధాకరం

**ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన చైర్మన్ త్రిమూర్తులు**



**ఏలూరు: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** మాజీ మంత్రి ఆళ్ల నాని మృతి బాధాకరమని, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ఆళ్ల నాని సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు అన్నారు. గురువారం ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చైర్మన్ త్రిమూర్తులు చేరుకుని మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నిరుద్యోగ యువత భవితకు భరోసా...

**తోట సీతారామలక్ష్మి**



**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవితకు భరోసాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబడిందని మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏపీ ప్రభుత్వం ఈ సంవత్సరంలో 10,060 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియమకమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలను పారదర్శంగా నిర్వహించి ప్రస్తుతం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 892 ప్రభుత్వ ఉద్యోగాలలో గ్రూప్ -1 ఉద్యోగాలకు 163 పోస్టులు మరియు వివిధ శాఖలలో గ్రేడ్- 2 విభాగాలలో 792 ఉద్యోగాలకు ఈనెల 15వ తేదీన నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల నియమకానికి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసినందున ఎన్డీఏ కూటమి నాయకులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ మెంటే పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏపీపీఎస్సీ నియామకాల్లో అవినీతి అవకతవకలు జరిగాయనె ఆరోపణలతో సిట్ విచారణ జరుపుతున్నందున కూటమి ప్రభుత్వం నియమించిన డీఎస్సీ ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం పారదర్శంగా నిర్వహించబోవు ఏపీపీఎస్సీ పరీక్షలలో నిరుద్యోగ యువత, పీజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం పోలీస్, టీచర్ల ఉద్యోగాలు కల్పించి అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తూ లక్షలాది ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల లో అభ్యర్థుల వయస్సును 44 సంవత్సరాలకు పెంచడం పట్ల నిరుద్యోగ యువత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గోకరాజు పాండురంగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారాజు కూటమి నాయకులు ఉప్పులూరి చంద్రశేఖర్ మద్దుల రాము చల్లబోయిన గోవింద్ కోళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం



**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** స్థానిక ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఐదు రోజుల పాటు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.కె.జె. ప్రసూన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల సౌకర్యాలు, కెరీర్ అవకాశాలు, పరీక్షల విధివిధానాలు, యాంటీ ర్యాగింగ్, భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. అరవిందస్వామి, హెచ్ఓడీలు లక్ష్మీకాంతం, డాక్టర్ విద్యా మల్లేశ్వరమ్మతో పాటు అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలి: విఆర్ఏలు

**రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు**




**ముమ్మిడివరం, సెప్టెంబర్ 17 ( మీ వార్త ప్రతినిధి ):**తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ముమ్మిడివరం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సమైక్యాంధ్ర ఉద్యమ శిబిరంలో ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు రిలే నిరహారదీక్షలు చేపట్టారు.వరదలు ,రీ సర్వే ,తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న వీఆర్ఏలకు సరైన జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి వేతనాలు పెంచాలని, అర్హత ఉన్న వీఆర్ఏలకు వన్ టైం సెటిల్మెంట్ క్రింద వీఆర్వోలు, అటెండర్, నైట్ వాచ్మెన్ ,డ్రైవర్ల కింద ప్రమోషన్ కల్పించాలని, 20 శాతం ఉన్న ప్రమోషన్ శాతాన్ని 70 శాతం వరకు పెంచాలని ,మూడేళ్లు పైబడి నామినేగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని వారి డిమాండ్ చేశారు. రెండవ రోజు నిరసన లో భాగంగా డాక్టర్ బి అర్ ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ శిబిరంలో రామేశ్వరపు శ్రీనివాసరావు, మాగాపు పరుశు రాముడు, గోదాసి సత్యనారాయణ ,మంగా నాగయ్య, రావి అర్జున్ రావు, ఏ లక్ష్మి ,కె లోవ లక్ష్మి ,భారతి దేవి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా దేవశిల్పి విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని, పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐ.పి.ఎస్., ఆదేశానుసారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి. సత్యనారాయణ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్‌ను ప్రపంచపు మొట్టమొదటి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా కొలుస్తారని తెలిపారు. కష్టపడే తత్వం, అంకితభావం, పట్టుదల మరియు నైపుణ్యం ఉంటే మానవుడు సాధించలేనిది ఏదీ లేదనే శక్తివంతమైన సత్యాన్ని విశ్వకర్మ భగవాన్ జీవితం బోధిస్తుందని ఆయన పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో అహర్నిశలు శ్రమిస్తూ, తమ అద్భుతమైన నైపుణ్యంతో కళాఖండాలను సృష్టిస్తున్న శిల్పులకు, చేతివృత్తుల కళాకారులకు విశ్వకర్మ భగవాన్ ఎల్లప్పుడూ గొప్ప ప్రేరణగా నిలుస్తారని, వివిధ రంగాల్లో చెమటోడ్చి కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క శ్రమజీవికి ఆయన ఆశీస్సులు ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ వేడుకల్లో మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) ఇ.ఇందుమతి,ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## యూపీఐ ఛార్జీల ప్రతిపాదన విరమించుకోవాలి





**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పెన్మెత్స దుర్గాభవాని డిమాండ్ చేశారు. గురువారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించి ప్రజలను యూపీఐ వినియోగానికి అలవాటు చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఛార్జీలు విధించాలనుకోవడం ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని అన్నారు. చిన్న వ్యాపారులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు యూపీఐపై ఆధారపడుతున్నందున ఛార్జీల భారం చివరకు వినియోగదారులపైనే పడుతుందని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి:

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని దుర్గాభవాని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని, ఏఐటీయూసీ, సీపీఐ సీనియర్ నాయకుడు పల్లా సూర్యారావు, నేపాల్ వరదల్లో మృతిచెందిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



పి. గన్నవరం సెప్టెంబర్ 12(మీ వార్త విలేఖరి రవి). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ ను పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు భూముల్లో సాగు చేస్తున్న మిర్చి రైతులకు యూరియా, డీఏపీ

**కుక్కునూరు, వేలేరుపాడు**

**సెప్టెంబర్ 17 (మి వార్తా ప్రతినిధి)**
కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టిన వ్యవసాయ శాఖ
పోలవరం ప్రాజెక్టు కింద భూసేకరణకు గురైన భూముల్లో ప్రస్తుతం మిర్చి తదితర పంటలను సాగు చేస్తున్న రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులను అందించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. భూములు ప్రాజెక్టు పరిధిలోకి వచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆయా భూముల్లో వాస్తవంగా పంటలు సాగు చేస్తున్న రైతులకు పంట అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ షేక్ హబీబ్ భాషా వారి ఆదేశాల మేరకు, కె.ఆర్. పురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పి.జి. బుజ్జిబాబు పర్యవేక్షణలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పోలవరం ప్రాజెక్టు పరిధి భూముల్లో మిర్చి సాగు చేస్తున్న రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన రైతులకు ־ూ׳ూ×మీ ఆన్‌లైన్ విధానం ద్వారా యూరియా, డీఏపీ ఎరువులు అందించేందుకు ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.
పోలవరం ప్రాజెక్టు భూసేకరణ కారణంగా ఆయా భూములకు సంబంధించిన సాధారణ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు చోటుచేసుకోవడంతో, కొన్ని భూముల వివరాలు సాధారణ పద్ధతిలో అందుబాటులో



లేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భూముల్లో వాస్తవంగా సాగు చేస్తున్న రైతులకు ఎరువుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, పంట సాగు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులను ־ూ׳ూ×మీ విధానంలో నమోదు చేసి ఎరువులు అందించేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది.
ప్రస్తుతం మిర్చి పంటకు అవసరమైన పోషకాలు అందించడంలో యూరియా, డీఏపీ కీలకమైనందున, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పోలవరం ప్రాజెక్టు పరిధి భూముల్లో మిర్చి సాగు చేస్తున్న రైతులు తమ రైతు వివరాలు, పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రం (־ూఖ) సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు. రైతులు అందించిన వివరాలను సంబంధిత వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం, పంట సాగు వాస్తవికతను నిర్ధారించి, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన రైతులకు ־ూ׳ూ×మీ ద్వారా ఎరువుల సరఫరాకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకతను పాటిస్తూ, వాస్తవంగా పంట సాగు చేస్తున్న అర్హత కలిగిన రైతులకు మాత్రమే అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు.
పోలవరం ప్రాజెక్టు పరిధిలోని భూముల్లో సాగు చేస్తున్న రైతుల పంట అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారికి సకాలంలో ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మిర్చి సాగు చేస్తున్న రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందకుండా, సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని భూముల్లో సాగు చేస్తున్న రైతుల పంట ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్ అందుబాటులో ఉండేలా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు.
మండల వ్యవసాయ అధికారి
వేలేరుపాడు
ఖ. గంగాధరం

# రుద్రార్చనతో దైవభక్తి.. వందేమాతరంతో దేశభక్తి

**మొవ్వ మండలం, సెప్టెంబర్ 17:(మీ వార్త ప్రతినిధి)**
మల్లేశ్వరం దళితవాడలో సామాజిక సమరసతకు ప్రతీకగా ఆధ్యాత్మిక కార్యక్రమం
దైవభక్తి, దేశభక్తి, సామాజిక సమరసతను సమన్వయం చేస్తూ మొవ్వ మండలం మల్లేశ్వరం దళితవాడలోని రామాలయంలో గురువారం రాత్రి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత మహిళలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

**ఆశీర్వాద దీపంతో ప్రారంభం**
కార్యక్రమాన్ని దళిత మహిళల భాగస్వామ్యంతో ఆశీర్వాద దీపం వెలిగించి ప్రారంభించారు. అనంతరం రుద్రార్చన, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు.
మహిళలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని సామూహికంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. రామాలయ ప్రాంగణం భక్తిగీతాలు, మంత్రోచ్ఛారణలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తమ ప్రాంతంలోని ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**రుద్రార్చనతో దైవభక్తి**
రుద్రార్చన ద్వారా పరమేశ్వరుని పట్ల భక్తి, విశ్వాసాలను వ్యక్తం చేశారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో పూజలు కేవలం వ్యక్తిగత ఆధ్యాత్మిక అనుభూతికే పరిమితం కాకుండా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర మైత్రిని పెంపొందించేందుకు కూడా దోహదపడతాయనే భావనను కార్యక్రమం ప్రతిబింబించింది.
కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో పూజలు నిర్వహించారు. కుటుంబాల సంక్షేమం, గ్రామ ప్రజల శ్రేయస్సు, సమాజంలో శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.

**వందేమాతరంతో దేశభక్తి**
పూజా కార్యక్రమాల అనంతరం భక్తులంతా కలిసి వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించారు. దీంతో రామాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు జాతీయ భావన కూడా ప్రతిధ్వనించింది.
రుద్రార్చన ద్వారా దైవభక్తిని, వందేమాతరం ద్వారా దేశభక్తిని వ్యక్తం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. దైవంపై విశ్వాసం, దేశంపై గౌరవం, సమాజంపై బాధ్యత అనే మూడు విలువలను



ఒకే వేదికపై చాటిచెప్పేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశం పట్ల గౌరవం, జాతీయ ఐక్యత, సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యత ప్రతి పౌరుడిలో పెంపొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

**సామాజిక సమరసతకు ఆచరణాత్మక అడుగు**
దళితవాడల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఆత్మీయ సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వి హెచ్ పి కృష్ణా జిల్లా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
సామాజిక సమరసత అంటే కేవలం ఒక నినాదం కాకుండా, సమాజంలోని ప్రతి వర్గంతో కలిసి జీవించడం, కలిసి ప్రార్థించడం, పరస్పరం గౌరవించుకోవడం, సుఖదుఃఖాల్లో భాగస్వాములు కావడం ద్వారా ఆచరణలో చూపించాల్సిన విలువ అని నిర్వాహకులు పేర్కొన్నారు.
మల్లేశ్వరం కార్యక్రమం కూడా అదే భావనకు ప్రతీకగా నిలిచింది. దళిత మహిళలు, స్థానిక భక్తులు, వి హెచ్ పి కార్యకర్తలు కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయతకు వేదికగా మారింది.

**అన్ని దళితవాడలను సందర్శించాలన్న సంకల్పం**
వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ కార్యక్రమ నిర్వాహకులను అభినందించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దైవభక్తి మనకు ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తుంది. దేశభక్తి దేశం పట్ల మన బాధ్యతను గుర్తుచేస్తుంది. ఈ రెండు విలువలు సమాజంలో ఐక్యత, సేవాభావం, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడతాయి” అని అన్నారు.
సామాజిక సమరసతలో భాగంగా కృష్ణా జిల్లాలోని అన్ని దళితవాడలను సందర్శించి, అక్కడి ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వి హెచ్ పి కృష్ణా జిల్లా కట్టుబడి ఉందని డా. బూరగడ్డ శ్రీనాథ్ తెలిపారు.
ప్రతి గ్రామంలోని ప్రతి వర్గంతో ప్రత్యక్షంగా మమేకమై, వారి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా పరస్పర విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

**ఆత్మీయతే సామాజిక సమరసతకు పునాది**
సమాజంలో భేదాలు కాకుండా బంధుత్వ భావన బలపడాలని, పరస్పర గౌరవం మరియు సోదరభావం పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతిలోని “సర్వే జనాః సుఖినో భవంతు”, “లోకాః సమస్తాః సుఖినో భవంతు” వంటి విశాలమైన భావనలు సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తాయని పేర్కొన్నారు.
ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒకచోట చేర్చి పరస్పర పరిచయాన్ని, ఆత్మీయతను పెంచుతాయని, అదే సామాజిక సమరసతకు బలమైన పునాదిగా మారుతుందని తెలిపారు.
పి వి ఎస్ నాయుడు అభినందనలు,వి హెచ్ పి కృష్ణా జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.
దళితవాడల్లో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు పరస్పర ఆత్మీయత, సోదరభావం, సామాజిక సమరసతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులు, మహిళలు కార్యక్రమానికి ఉత్సాహంగా హాజరై విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు.

**ప్రముఖుల పాల్గొనడం**
ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ గుంటుపల్లి విజయబాబు, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ మాదిరి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. రామాలయ దళిత పూజారి శ్రీ మద్దుల ఏడుకొండలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రుద్రార్చన, కుంకుమార్చనలో భాగస్వాములయ్యారు. కార్యక్రమం చివరలో వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపిస్తూ దేశభక్తి భావనను చాటుకున్నారు.రుద్రార్చనతో దైవభక్తి.. వందేమాతరంతో దేశభక్తి.. పరస్పర ఆత్మీయతతో సామాజిక సమరసత.. అనే సందేశంతో మల్లేశ్వరం దళితవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, జాతీయ భావన, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# కీర్తిశేషులు శ్రీ వన్నెంరెడ్డి రామమోహన రావు గారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి

**మచిలీపట్నం సెప్టెంబర్ 17(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా మచిలీపట్నం బందరు మండలం మంగినపూడి గ్రామానికి చెందిన శ్రీ వంగవీటి మోహన రంగా గారి అభిమానులు. కీర్తిశేషులు శ్రీ వన్నెంరెడ్డి రామమోహన రావు గారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆయన కుమారుడు వన్నెంరెడ్డి సుధాకర్ గారిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి రామమోహనరావు రావు గారి లేని లోటు తీర్చలేనిదని వారి పవిత్రాత్మ శాంతించాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కీర్తిశేషులు శ్రీ వంగవీటి మోహన రంగా గారి అనుచరులైన కొప్పుల వెంకట్ గారు.(విజయవాడ) బుల్లెట్ ధర్మారావు గారు, మెండు భానుమూర్తి గారు, ఆలపాటి ప్రకాష్ గారు,




# మల్లవరం ఉప సర్పంచ్ ధారావతు యశోద చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ




**తల్లాడ మీ వార్త ప్రతినిధి.17.9.2026**
ప్రజా పాలన దినోత్సవం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా. తల్లాడ మండలం. మల్లారం గ్రామపంచాయతీ నందు ఉప సర్పంచ్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉప సర్పంచ్ ద్వారావతి యశోద. డా శ్రీకాంత్. అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాఠశాల ఉపాధ్యాయులు. ఎర్రి నర్సారావు. ఎర్రి కృష్ణారావు కోప్పల నరసింహారావు. అయినాల రామలింగేశ్వర రావు. వార్డు నెంబర్లు ధారావత అనురాధ. మేడి అలివేలు. పసుపులేటి కోటేశ్వరరావు. దోన్నపోయిన సుజాత. ఎక్కిరాల గోపాలరావు. మేడి రాధమ్మ. కటికి ప్రసాదు. తోట మురళి. ధనకొండ ఉపేందర్ రావు. చాపల రాఘవరావు. దారావతు శ్రీనివాసరావు. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గోదావరి నదిలో స్నానం చేస్తుండగా 16 ఏళ్ల బాలుడు గల్లంతు



**కుక్కునూరు సెప్టెంబర్ 17 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండలం పెదరావిగూడెం గ్రామంలోని పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తుండగా 16 ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు గల్లంతైన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది.అల్లిగూడ గ్రామానికి చెందిన బూరం పాల్రాజ్ (16), తండ్రి శ్రీనివాసరావు, గుంటూరులోని బాష్యం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ రోజు మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు పాల్రాజ్ తన స్నేహితులు తానికొండ సతీష్ (16), మద్దిబోయిన మణికంఠ (16), పేకేటి బాబి (25)లతో కలిసి పెదరావిగూడెం గ్రామంలోని శివాలయానికి వెళ్లారు. అనంతరం సుమారు 3:30 గంటలకు పుష్కర్ ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ పాల్రాజ్, మణికంఠ ఇద్దరూ గోదావరి నదిలో స్నానం చేయడానికి దిగారు. కొద్దిసేపటి తరువాత మణికంఠ నది నుంచి బయటకు వచ్చి పాల్రాజ్‌ను కూడా బయటకు రావాలని కోరినప్పటికీ, పాల్రాజ్ బయటకు రాకపోవడంతో గోదావరి నదిలో గల్లంతైనట్లు అతని స్నేహితులు తెలిపారు.నది నీటి లోతు మరియు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల పాల్రాజ్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.
సమాచారం అందుకున్న వెంటనే కుక్కునూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్థానికులు మరియు సంబంధిత సిబ్బంది సహకారంతో గోదావరి నదిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేసు నమోదు చేయడం జరిగింది. కుక్కునూరు పోలీస్ స్టేషన్ ఏలూరు జిల్లా

# ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు వర్క్‌షాప్ నిర్వహించిన ణ్.జు.ూ శ్రీ పి. రామలక్ష్మణ మూర్తి




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం కె. గంగవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కు ఎస్.కె.పి.జి.ఎన్ ఉన్నత పాఠశాలలో ఎన్.జి.సి. వర్క్‌షాప్ ణ్.జు.ా శ్రీ పి. రామలక్ష్మణ మూర్తి అధ్వర్యం లోనిర్వహించబడింది.ఈ కార్యక్రమనికి అధ్యక్షునిగా పాఠశాల హెచ్.ఎం శ్రీ టి.వీరరాఘవ రెడ్డి వ్యవహారించారు.కార్యక్రమంలో జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ ూ=+చీఎ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక మండల అధికారులు వీజు0-1, 2 శ్రీ వీ శ్రీనివాసరావు , శ్రీమతి వి. నాగేశ్వరి ఖ. గంగవరం వీజు0-1 శ్రీ,־ూ. నాగ రాజు తదితరులు పాల్గొన్నారు. చీ+జ జిల్లా కో-ఆర్డినేటర్ ూ=+చీఎ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.=ూ .ంవ్ వీ.రామలక్ష్మి చీ.+.జ , ప్రకృతి కనెక్ట్ యాప్ గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత మొక్కలు నాటించడం, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించడం మరియు సీడ్‌బాల్స్ (ూవవసఝశ్రీశ్రీం) విత్తనాల గ్రీటింగ్ కార్డులు తయారీ వంటి వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

# మంత్రి గారి ఆనందం కోసమే.. ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం పై కుట్ర..



**రామచంద్రపురం మండలం మీ వార్తా ప్రతినిధి ( సెప్టెంబర్ 17 )** ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం వెలుపల ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయాన్ని ఎండోమెంట్ శాఖకు అప్పగించాలంటూ నోటీసులు జారీ చేయడంపై మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ , రామచంద్రపురం నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ ప్రశ్నించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ నిర్ణయం మేరకు ఎండోమెంట్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్ ఈ నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.
1963లో నిర్మించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతోందని, ఆలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను ట్రస్ట్ సభ్యులే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఆలయానికి ఎలాంటి ఆదాయం లేదని, అదేవిధంగా ఎటువంటి ఆస్తులు కూడా లేవని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని ఎండోమెంట్ శాఖకు అప్పగించాలంటూ నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన మీడియా సంస్థల ద్వారా ప్రశ్నించారు. ఆలయ చరిత్ర, ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్వహణ, ఆలయానికి ఉన్న వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయస్థాయి సాఫ్టాల్ పోటీలకు ఎంపికైన నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని




**తిరువూరు సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఉమ్మడి తరుణవేణి జాతీయస్థాయి సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో తరుణవేణి ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామోపాధ్యాయులు మేరుగు రమేష్ తెలిపారు. అంతేకాక మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ లో ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతీయస్థాయి సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో తరుణవేణి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ సబ్-జూనియర్ బాలికలకు నరసాపురంలోనే ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన బాలికలు సెప్టెంబర్ 18 నుంచి 25వ తేదీ వరకు నరసాపురంలో వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ పొందనున్నారు. ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినిని జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యే స్థాయికి తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులు మేరుగు రమేష్ ను ప్రముఖ నాయకులు గొటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ శోభాలత అభినందించారు. విద్యార్థిని తరుణవేణికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా జనసైనికుల ఆశీర్వాద దీపం



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, 23వ వార్డులో లక్కీ యూత్ నేతృత్వంలో మహిళలందరితో కలిసి ప్రధాని మోదీ ఆశీర్వాదం కోసం ఆశీర్వాద దీపం వెలిగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసిన ఘనత మోదీదని, హిందువుల చిరకాల వాంఛ అయిన అయోధ్య రామాలయాన్ని నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందని, నేడు శత్రు దేశాలు భారత్ వైపు చూడాలంటే భయపడే స్థాయికి దేశాన్ని తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు మోదీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ,ఎంసీ చైర్మన్ చేపల మంగా రమేష్, జనసేన జిల్లా కార్యదర్శి మద్దాల మణికుమార్,జనసేన నాయకులు మలపాక చిట్టి, కంచు మూర్తి,సాయి వెంకటేష్, అంజి,ఉదయ్ మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## స్వర్గీయ పసుపులేటి సాయి విరాజిత జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**పెంటపాడు సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)**ంతాడేపల్లిగూడెం మానవత సభ్యులు మరియు లెక్చరర్ కె.వి. రామారావు,పద్మావతి దంపతుల మనవరాలు స్వర్గీయ పసుపులేటి సాయి విరాజిత జయంతి సందర్భంగా గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు మానవత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెంటపాడు డి.ఆర్. గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిభ గల 50 మంది పేద విద్యార్థులకు యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. వీరికి ఆర్థిక సహకారం అందించిన దాతలు,మానవత సంస్థ, తాడేపల్లిగూడెం - 10 మందికి,కె.వి. రామారావు 10 మందికి,కె.బి.కె.వి. సత్యనారాయణ 10 మందికి,జి. శ్రీనివాస్ 10 మందికి,డి.పి. నాయుడు 10 మందికి సహకరించారు. ఈ కార్యక్రమాలలో మానవత సభ్యులు కె.వి. రామారావు దంపతులు, మానవత చైర్ పర్సన్ పైడికొండల సింధు, అధ్యక్షులు కర్రి రాజారావు, సెక్రటరీ బొడ్డు అరుణ, కన్వీనర్ బంగార్రాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీ జినపనేని రాజేంద్రకుమార్, గట్టెం నవీన్, డి.పి. నాయుడు, మిరియాల కిషోర్, బురిడీ సతీష్, ఎర్ర ఆంజనేయస్వామి, గొర్రెల శ్రీనివాస్, వాసా భక్తుల మోహన్, బత్తుల ప్రసాద్, కె.బి.కె.వి. సత్యనారాయణ, కె.కె. రెడ్డి, బి. రాజేంద్రప్రసాద్, ప్రశాంతి, విజయకుమారి, వి.వి. గోపాల్ రాజు, పి. వెంకటరమణ, డా. జి. వాణి, వి.జి. ఆంజనేయులు మరియు పెంటపాడు కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై భారీ కొండచిలువ మృతి



**ఎటపాక, సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** ఎటపాక మండలం చోడవరం పరిధిలోని జాతీయ రహదారి పక్కన గురువారం సాయంత్రం సుమారు ఐదు అడుగుల పొడవున్న భారీ కొండచిలువ మృతి చెంది కనిపించింది. కొండచిలువ తలపై బలమైన గాయం ఉండటంతో, రహదారి దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందా.. లేక ఎవరైనా కొట్టి చంపారా అనే విషయం తెలియరాలేదు. ఇటీవల గోదావరి నదికి వచ్చిన వరదల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల నుంచి కొండచిలువ కొట్టుకొచ్చి, చోడవరం పరిధిలోని అటవీ పొదల్లోకి చేరి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. జాతీయ రహదారి సమీపంలో ఇంత భారీ కొండచిలువ మృతి చెంది కనిపించడంతో పరిసర ప్రాంతాల్లో మరికొన్ని కొండచిలువలు సంచరిస్తున్నాయా అనే ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సమీప అటవీ, మైదాన ప్రాంతాల్లో పశువులు, గొర్రెలు, మేకలను మేపే కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. రహదారి పక్కన భారీ కొండచిలువ పడి ఉండటాన్ని చూసేందుకు స్థానికులు, బాటసారులు ఆసక్తిగా గుమిగూడారు. సమాచారం అందుకున్న స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో ఎఫ్ఆర్ఓ మూర్తి, డిప్యూటీ రేంజర్ అశ్విని కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని కొండచిలువ మృతిపై వివరాలు సేకరిస్తున్నారు. మృతికి అసలు కారణం అధికారుల పరిశీలన అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## దేశ ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్ పంపిణీ





**ముమ్మిడివరం సెప్టెంబర్ 17 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి పిహెచ్ సిలో దేశ ప్రదాని నరేంద్ర మోదీ గారి పుట్టినరోజు సందర్బంగా పిహెచ్ సి ఆవరణంలో కేకు కట్ చేసి రోగులకు పండ్లు,పాలు, బ్రెడ్ పంపిణి చేసి,మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు. ఆయనతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద,ఐ.పోలవరం మండలం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు,దాట్ల పృథ్వి,దాట్ల పవన్,జిల్లా టిడిపి సెక్రెటరీ సాకా సీతాదేవి,టి.కొత్తపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రాజు,జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్ నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు యాళ్ల ఉదయ్ ముమ్మిడివరం టిడిపి నాయకులు భీమవరపు శ్రీనివాస్ మరియు ఎన్డీఏ కూటమినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణపురంలో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం: సెప్టెంబర్ 17: మీ వార్త ప్రతినిధి:** భీమవరం మండలం రామాయణపురం గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి బాల గణేష్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. దైవ కార్యక్రమాల్లో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని, రాత్రి వేళల్లో భక్తులకు అని అన్న ప్రసాదాన్ని అందించడం అభినందనీయమన్నారు. యువత ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నారని బాల గణేష్ యూత్ సభ్యులను అభినందించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, బాల గణేష్ యూత్ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన కవి మంజుష కి వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 6,55,441 ల సిఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సిఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, దువ్వా శ్రీను,పంతం శేఖర్ ఆకుల నాని,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినవేడుకలు




**లింగపాలెం, సెప్టెంబర్ 17 ( మీ వార్త విలేఖరి ):**ప్రధాని పురస్కరించుకొని "సేవ సంకల్పం అభిమేయం" లో భాగంగా మెడికల్ క్యాంపును చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ప్రారంభించారు. దేశ నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం నుండి నెల రోజుల పాటు గ్రామాల్లో నివసించు సేవ సంకల్పం అభిమేయం ప్రభుత్వ వైద్య శిబిరాలను ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ లింగపాలెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ప్రధాన నరేంద్ర మోడీ జన్మదినోత్సవం విద్య ఆరోగ్య పరిశుద్ధత మెరుగుపరచడానికి ఇలాంటి జన్మదినోత్సవాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాం దేశం అన్ని రంగాల్లో సర్వేలను సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేలను సాధికారి డాక్టర్ నరేంద్ర కృష్ణ వైద్యాధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది. మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి

### ఎంపీడీవోకు దళిత కుటుంబ సంక్షేమ సంఘం వినతి



**చింతూరు,సెప్టెంబర్ 17 మీ వార్త పత్రిక ప్రతినిధి :** చింతూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ,దొల్లల బజారు, మెడికల్ కాలనీ తదితర ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల బెడద,దుర్వాసనతో పాటు వ్యాధుల వ్యాప్తి ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

## పెంటపాడు మండలంలో రూ. 1.11 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ వెంకటలక్ష్మి



**పెంటపాడు సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో రూ. 1 కోటి 11 లక్షలతో నిర్మించిన రోడ్లు, డ్రైన్లు, కాలువ రేవులను పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి ప్రారంభించారు. దర్శిపర్రు, వల్లూరుపల్లి, బి.కొండేపాడు, మీనవల్లూరు, రామచంద్రపురం, చింతపల్లి గ్రామాలలో ఆమె ఈ అభివృద్ధి పనులను జనసేన పార్టీ మండల అధ్యక్షులు పుల్లా బాబీ తదితర అధికారులు, నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న కృషి అనిర్వచనీయం అన్నారు. మునుపెన్నాడూ లేని విధంగా ఎమ్మెల్యే మండలం అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే ఎవరి పేరును ప్రతిపాదిస్తే వారి విజయానికి కృషి చేయాలన్నారు. పుల్లా బాబీ మాట్లాడుతూ క్రీస్తుపూర్వం క్రీస్తు శకం అన్నట్లు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి ముందు,వెనుక అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఎమ్మెల్యే సూచించే అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముప్పిడి వెంకటేశు,జనసేన మండల నాయకులు మైలవరపు పెదబాబు,ద్వారకా తిరుమల దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కసిరెడ్డి మధులత,జనసేన నాయకులు కోడె కాళీ, వైస్ ఎంపీపీ ముప్పిడి సరోజినీ,పీఆర్ ఏఈ బి. సూర్యచంద్రరావు,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ఎం. హేమంత్,ఎంపీటీసీ సభ్యులు డి. శ్రీనివాస్,డి. సత్యనారాయణ,ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో గర్భిణీకి రక్తదానం చేసిన వాసవి క్లబ్ సభ్యులు



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** అత్యవసర సమయంలో రక్తం అవసరమైన గర్భిణీ మహిళకు తాడేపల్లిగూడెం వాసవి క్లబ్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేశారు. గర్భిణీ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని తెలియగానే వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శివ, డైరెక్టర్ సీఏ మణికంఠ వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు వాసవి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు ఆలపాటి కృష్ణకుమార్, కార్యదర్శి ముత్తా శ్రీధర్ గుప్తా, ట్రెజరర్ పులవర్తి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ఎంతో విలువైన మానవతా సేవ అని పేర్కొన్నారు. రక్తదానం చేసి ఒక ప్రాణానికి అండగా నిలిచిన ముప్పిడి శివ, సీఏ మణికంఠలకు వాసవి క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అనంతగిరి మండలంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.

### కోండిభ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు,మిఠాయిలు పంపిణీ,కార్యక్రమం.



**అనంతగిరి,సెప్టెంబర్ 17 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కోండిభ గ్రామం గిరిజన ప్రాథమికోన్నత పాఠశాల (జి యు పి స్కూల్ ) లో భారత ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమినికి బీ.జే.పీ అనంతగిరి మండల అధ్యక్షులు అడ్డాల సోమరాజు దార్శనిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం హోట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మోదీ,దేశానికి చేస్తున్న సేవలను,గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న శ్రద్ధను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు,స్వీట్లు మరియు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపాలశెట్టి శ్రీనివాసరావు,పార్టీ ముఖ్య నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

### పేదలకు పండ్లు,వస్త్రాలు పంపిణీ.. అన్నదానం

**గోకవరం సెప్టెంబరు 17 ( మీ వార్త విలేఖరి ):** ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబరు బత్తుల వెంకన్న బాబు నివాస ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పండ్లు పంపిణీ చేశారు. గోకవరంలోని ధరణి ఫంక్షన్ హాల్ లో బిజెపి యువ నాయకుడు కర్రీ సూర్య మణికంఠ ఆధ్వర్యంలో ప్రధాని పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు
ఈ సందర్భంగా జరిగిన సభలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర, జిల్లా బిజెపి కార్యదర్శి కోన వెంకట సురేష్ సేవా సంకల్ప ఇన్చార్జులు కర్రీ సూర్య మణికంఠ, తొట్టా మల్లేశ్వరరావు, తామర్ల రాంబాబు, బిజెపి సీనియర్ నాయకులు రావిపాటి గోవిందరావు, ముక్క శ్రీను, ఉంగరాల ఆది విష్ణు తదితరులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన అతి సామాన్య కుటుంబంలో పుట్టి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్తానాన్ని ప్రారంభించి, బిజెపిలో కార్యకర్తగా ప్రస్తానాన్ని ప్రారంభించి, 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి అనేక ఆటుపోట్లు ఎదుర్కొని వరుసగా 13 ఏళ్ల పాటు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేసి 2014లో ప్రధానమంత్రి పీఠాన్ని అధిరోహించి, వరుసగా రెండుసార్లు పదవి కాలాన్ని పూర్తి చేసుకుని మూడోసారి ప్రధాని పీఠాన్ని అధిరోహించి వరుసగా 25 సంవత్సరాలు అత్యున్నతమైన ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి పదవులు లో కొనసాగిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని ,అది అంతా కూడా ఆయన మహోన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని, ఆయన నాయకత్వంలోని ప్రభుత్వంలో అసాధ్యాలను సుసాధ్యం చేశారని ,శతాబ్దాలుగా అపరిష్కృతముగా ఉన్నటువంటి అయోధ్యలోని రామజన్మభూమి సమస్యను న్యాయవ్యవస్థ ద్వారా న్యాయ పరిధిలో పరిష్కరింపబడటానికి మార్గము సుగమము చేసి భవ్య రామ మందిరం నిర్మాణము అనేటటువంటి కలను సాకారం చేసి వట్లాది హిందువుల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని, భారతదేశ సార్వభౌమత్వ అధికారానికి అవరోధముగా నిలిచినటువంటి భారత రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దు చేసి దేశ సార్వభౌమత్వ పరిరక్షణలో రాజీలేని విధానాన్ని అవలంబించి విజయం సాధించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని, కరోనా వంటి విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఆ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని దేశంలోని 140 కోట్ల మందికి వ్యాక్సిన్ వేయించి దేశ ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించిన ధీరోదాత్తుడు నరేంద్ర మోడీ అని, దేశంలోని ఏ పేదవాడు కూడా ఆకలితో అలమటించకూడదు అని సుమారు 80 కోట్ల మందికి నెల నెల రేషన్ షాపుల ద్వారా ఉచిత రేషన్ బియ్యాన్ని



అందిస్తూ పేదవారికి ఆహార భద్రత కల్పించిన అన్నదాత నరేంద్ర మోడీ అని, పహల్ గాం లో పాకిస్తాన్ కు చెందిన మతోన్మాద ఉగ్రవాదులు అమాయకులైన హిందువులను ఊచకోత కోసిన సందర్భంలో ఆపరేషన్ సింధూర్ నిర్వహించి పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసి ఆపరేషన్ మహాదేవ పేరుతో హిందువులపై దాడి చేసిన ఉగ్రవాదులను హతమార్చి భారత దేశం యొక్క శక్తి సామర్థ్యాలను పాకిస్థాన్కు, ప్రపంచానికి చాటి చెప్పిన శక్తివంతమైన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాక శక్తివంతమైన దేశంగా కూడా నిర్మించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని కొనియాడారు
ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు,జిల్లా నాయకులు,స్టేట్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75 పుట్టినరోజు ఘనంగా జరుపుకున్న - కూటమి నాయకులు.

**మామిడికుదురు సెప్టెంబర్ 17(మీ వార్త విలేఖరి రవి).** మగటపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ ఆలయ సెంటర్లో కేక్ ను కట్ చేసి దీపాలను వెలిగించి శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ నామన రాంబాబు పాల్గొని కేక్ కట్ చేసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత శ్రీ నరేంద్ర మోడీ గారికే దక్కుతుందని అన్నారు.శ్రీ నరేంద్ర మోడీ ప్రజా జీవితములోకి వచ్చే 25 సంవత్సరాల పూర్తి చేసుకోవటం ఎంతో సంతోషదాయకమని, గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు పనిచేసిన తరువాత మొదటిసారిగా 2014లో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ ఇప్పటివరకు 12 సంవత్సరాలు కంప్లీట్ చేసి ఇంకా ప్రధానమంత్రిగా



కొనసాగటం ఎంతో సంతోషదాయకముగా ఉందని అన్నారు. ప్రపంచ చిత్రపటంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన నాయకుడని కొనియాడారు. భారతదేశాన్ని ఒక గొప్ప అభివృద్ధి చెందిన దేశముగా తయారు చేయడంలో శ్రీ నరేంద్ర మోడీ చేసిన కృషి అమోఘమని, మన భారతదేశశీ కూడా ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధి పదంలో నడిపించడంలో శ్రీ నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఎన్డీఏ కూటమి పొత్తులో భాగముగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడిపించడానికి మన ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు కృషి చేస్తుంటే భారత ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ మనకి ఎంతో చేయూతనిస్తూ కేంద్రం నుంచి మన ఆంధ్రప్రదేశ్కి సమూచిత స్థానంలో నిధులను కేటాయిస్తూ మన ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి ప్రధంలో నడిపించడంలో శ్రీ నరేంద్ర మోడీ పాత్ర ఆ మోగమని కొనియాడారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోలిశెట్టి జగదీష్ కుమార్ ,నామల నాగేశ్వరరావు ,బొలిశెట్టి ఏసుబాబు బొలిశెట్టి జయరాం ,కుంపట్ల బాబ్జి యలంగి బాపూజీ ,కుంచె శ్రీనివాస్, నామన నానారు,సరిళ్ల సత్యనారాయణ , గుబ్బల మురళి , కట్టా రాజు, కట్టా చంటి, బోలిశెట్టి మాధవ, బొలిశెట్టి దత్తుడు, భోలిశెట్టి నాగభూషణం, చెల్లిబోయిన రామకృష్ణ, బొంతు రవి వర్మ ,మద్దంచెట్టి ఏసుబాబు, అడబాల రాంబాబు, బొలిశెట్టి గోవింద, నామన ప్రసాద్ వడ్లపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరం దళితవాడలో దైవభక్తి--దేశభక్తి సమ్మేళనం

**మొవ్వ సెప్టెంబర్ 17(మీ వార్త ప్రతినిధి)**
దళిత మహిళల ఆధ్వర్యంలో రుద్రార్చన, కుంకుమార్చన -- భక్తిశ్రద్ధలతో వందేమాతరం పూర్తి గీతాలాపన
మొవ్వ మండలం మల్లేశ్వరం దళితవాడలోని రామాలయంలో విశ్వ హిందూ పరిషత్ (ఎవ్రా) కృష్ణా జిల్లా వారి సహకారంతో గురువారం రాత్రి దైవభక్తి, దేశభక్తి, సామాజిక సమరసతను ప్రతిబింబించే ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు.
రాత్రి 7 గంటలకు దళిత మహిళల భాగస్వామ్యంతో ఆశీర్వాద దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రుద్రార్చన, కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
దళితవాడకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.
ఈ సందర్భంగా భక్తులు వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించారు. దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. దైవంపై విశ్వాసం, దేశంపై గౌరవం, సమాజం పట్ల బాధ్యత అనే భావనలు కార్యక్రమంలో ప్రధానంగా ప్రతిఫలించాయి.
కార్యక్రమంలో శ్రీ ప్రసన్నజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ గుంటుపల్లి విజయబాబు, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ మాదిరి కిరణ్‌బాబు తదితరులతో పాటు ఆలయ దళిత పూజారి శ్రీ మద్దుల ఏడుకొండలు పాల్గొన్నారు.వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ, దైవభక్తి మనలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తే, దేశభక్తి దేశం మరియు సమాజం పట్ల మన బాధ్యతను గుర్తుచేస్తుందని అన్నారు. భారతీయ సంస్కృతిలోని ఆధ్యాత్మిక విలువలు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తాయని తెలిపారు.
వి హెచ్ పి కృష్ణా జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు నాయుడు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి, పూజలో పాల్గొన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు పరస్పర ఆత్మీయతను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.



సామాజిక సమరసతలో భాగంగా కృష్ణా జిల్లాలోని అన్ని దళితవాడలను సందర్శించి, అక్కడి ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వి హెచ్ పి కృష్ణా జిల్లా సంకల్పంతో ముందుకు సాగుతోందని డా. బూరగడ్డ శ్రీనాథ్ తెలిపారు.
సమాజంలోని ప్రతి వర్గంతో ఆత్మీయ సంబంధాలను పెంపొందించడం, పరస్పర గౌరవం మరియు సోదరభావాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు.
దైవభక్తితో మనసులను, దేశభక్తితో హృదయాలను, సామాజిక సమరసతతో సమాజాన్ని ఏకం చేయాలనే సందేశంతో మల్లేశ్వరం కార్యక్రమం కొనసాగింది.

## శ్రీ మాత్రే నమః
## శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం లో సిజిఎఫ్ నిధులతో కాలక్షేప మండపం నిర్మాణం

శ్రీమాత్రే నమఃశ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కి ధర్మకర్తల మండలి నీ నియామకం జరిగి తదుపరి 17-9-2025 వ తేది న దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం ప్రమాణ స్వీకారం జరిగినది . ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము ,మరియుఇతర ప్రముఖులు హాజరైనారు శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన రావు ( మోహన్ ) ధర్మకర్తల మండలి చైర్మన్ గా మరియు శ్రీమతి తూము రాజ్యలక్ష్మి, శ్రీమతి గుడ్లవల్లేటి వాణి, శ్రీ ముగం ఆంజనేయులు, శ్రీ కళ్లేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్ర రావు,శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు, శ్రీ మతి పెద్దిబోయిన శ్యామల దేవి, శ్రీమతి నూతలపాటి లక్ష్మీ పావని,శ్రీమతి ఊస్తేల కోటేశ్వరమ్మ,శ్రీ వీర వెంకట నాగ లీలా శేఖర్ సభ్యులు గా మరియు ఎక్స్ ఆఫీషయో మెంబర్ గా రుద్రపాక శరత్చంద్ర శివ సంతోష్ఈ శర్మ ప్రమాణ స్వీకారం చేసి ఈ రోజుకి ఒక సంవత్సరకాలం పూర్తయినదిధర్మకర్తల మండలి , కార్యనిర్వాహణాధికారి మరియు దేవస్థానం సిబ్బంది సంయుక్తంగా దేవస్థానంలో ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినారు గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము ఆశీస్సులతో షాపింగ్ కాంప్లెక్స్ 2 14 షాపులతో , షాపింగ్ కాంప్లెక్స్ 3 8 షాపుల తో నిర్మాణం , జల ప్రసాదానికి షెడ్డు దాతల సహాయ సహకారాలతో నిర్మాణములు చేసి యున్నారు , చైర్మన్ గారి సొంత సొమ్ముతో రావి చెట్టు చుట్టూ చపటా నిర్మాణం చేసి యున్నారు. కాళ్లు చేతులు శుభ్రపరచుకోవడానికి కుళాయిలు ఏర్పాటు చేయడం, అదేవిధంగా కోటి రూపాయలు దేవస్థానం మరియు సిజిఎఫ్ నిధులతో కాలక్షేప మండపం నిర్మాణం జరుగుతుంది. ఆర్డబ్ల్యూఎస్ వారిచే 15 లక్ష రూపాయల తో ఆడవారికి మరియు



మగవారికి మరుగుదొడ్లు నిర్మాణం జరుగుచున్నది భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించుచున్నారు చైర్మన్ గారు ప్రతినిత్యం దేవాలయానికి వచ్చి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూచుకొనుచున్నారు ప్రతి శుక్రవారం కూడా వందమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ ది 7-8-2026 వ తేదీన గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము చే ప్రారంభించి ప్రతీ శుక్రవారం జరుగుచున్నది అదేవిధంగా రాత్రుల లో దేవాలయం కనులకు మేరుగోట్లు గొలిపే విధంగా రోడ్డుమీద ప్రధాన దేవాలయానికి విద్యుత్ దీపాలంకరణ ఓంకారం నిరంతరం వెలుగుచున్నవి. దేవస్థానం అభివృద్ధి గుడివాడ నియోజక శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము సహాయ సహకారాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల తో దేవస్థానం చైర్మన్ శ్రీ ఈడే మోహన్ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు మరియు ధర్మకర్తల మండల సభ్యులు కలసి దేవస్థానంలో అనేక అభివృద్ధి పనులు చేయుట జరుగుచున్నది.

## గణపతి నిమజ్జనాలకు లైట్లు ఏర్పాటు...



**వేలేరుపాడు సెప్టెంబర్ 17 (మి వార్తా ప్రతినిధి)** రుద్రంకోట గ్రామంలో గణేశుని నిమజ్జనాలకు కొరకు పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిమజ్జనలు జరిగే ప్రాంతంలో లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా వినాయక నిమజ్జనం కొరకు వచ్చే భక్తులు తప్పకుండ గ్రామస్తుల సహకారం తీసుకోవాలని, అదేవిధంగా రేవుల వద్ద గజా ఇతగాళ్ళను కూడా పెట్టడం జరిగింది అని అన్నారు.భక్తులు ఎవ్వరు కూడా నీటి లోతులకు వెళ్ళారాదు అని ఒంటరిగా కూడా గోదావరి వద్దకు రాకూడదని ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తలు పాటించాలని కోరారు. వారితో పాటు రుద్రంకోట జనసేన పార్టీ నాయకులు కొవ్వాల క్రాంతికుమార్ కూడా పర్యవేక్షణ చేసి నిమజ్జలనాలకు వచ్చే భక్తులకు గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు హాజరైన -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**మామిడికుదురు సెప్టెంబర్ 17 ( మీ వార్త విలేఖరి రవి).** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాసర్లపూడి వినాయక గుడి వద్ద గిడ్డి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మోదీ గారి ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవ కోసం ఆశీర్వాదంగా ఆలయ ఆవరణంలో దీపం వెలిగించారు గిడ్డి సత్యనారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా ముందుకు నడిపిస్తున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి తన తరఫున, పి. గన్నవరం నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
మోదీ గారి నాయకత్వంలో వికసిత్ భారత్--2047 లక్ష్యంతో దేశ అభివృద్ధి కొనసాగుతోందని, రైతులు, పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా,బోనం నాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి,విజిలెన్స్ డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు బల్ల సతీష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొమ్ముల కొండలరావు, సొసైటీ చైర్మన్ మంద గాంధీ, అప్పన వీరబాబు, మాజీ సర్పంచ్ ఆడబా తాతకాపు, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, ,మాజీ ఉపసర్పంచ్ తుండూరి , చుట్టుగుళ్ళ కిషోర్,లంక గ్రామ శాఖ అధ్యక్షులు కుడుపూడి సుబ్రహ్మణ్యం, కూటమి గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ యాడ్ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బొలిశెట్టి కార్యాలయంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 17 (మీ వార్త ప్రతినిధి(** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి కేక్ కట్ చేసి, కార్యకర్తలకు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 ఏళ్లు, దేశ ప్రధానిగా 12 ఏళ్లుగా అవిశ్రాంతంగా సేవ చేస్తున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు. హిందువుల చిరకాల స్వప్నమైన అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేయడం, ఆర్టికల్ 370 రద్దు, ప్రపంచంలో భారతదేశ ఖ్యాతిని పెంచడం, శత్రు దేశాలు భయపడేలా దేశ భద్రతను బలోపేతం చేయడం వంటి ఎన్నో ఘనకార్యాలు మోదీ హయాంలోనే జరిగాయని తెలిపారు.దేశ ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోదీ కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ,వర్తనపల్లి కాశి,దాసరి అప్పన్న, నరసి సోమేశ్వరరావు,పాలూరి వెంకటేశ్వరరావు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన వీర్నాల ఫౌండేషన్ అధినేత బాలాజీ జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం సెప్టెంబర్ 17(మీ వార్త ప్రతినిధి)** గూడూరు మండలం కోకా నారాయణపాలెం గ్రామంలో వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన మహోత్సవానికి వివిధ పార్టీల నాయకులు, వీర్నాల అభిమానులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను తిలకించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో వెలసిన సీతారామ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల నడుమ భారీ కేక్ కటింగ్ చేసి, గజమాలతో బాలాజీ గారిని ఘనంగా సత్కరించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తదుపరి ఏర్పాటు చేసిన వేదికపై నాయకులు, అభిమానులు బాలాజీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.